మెయిన్

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 239
పేజీలు : 3

మంగళవారం 31 మార్చి, 2026

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ


## భారీ నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**టీ మీడియా, మార్చి 30,ముంబాయి:**




భారత ఈక్విటీ సూచీలు వరుసగా రెండో సెషన్‌లోనూ నష్టాలతో ముగిశాయి. సోమవారం నిఫ్టీ 488 పడిపోయి 22,331 దిగువన ముగియగా, సెన్సెక్స్ 1,636 పాయింట్లకు పైగా క్షీణించి 71,948 దిగువన స్థిరపడింది. మార్చి నెలలో, సెన్సెక్స్, నిఫ్టీ రెండూ చెరో 11% పతనమయ్యాయి, దీంతో కోవిడ్ కాలం తర్వాత ఇదే అత్యంత దారుణమైన మార్చి నెలగా నిలిచింది. మార్చి 2026తో ముగిసే ఆర్థిక సంవత్సరానికి, నిఫ్టీ 5% పైగా క్షీణించగా, సెన్సెక్స్ 7% పడిపోయింది. ఏప్రిల్ 2025 నుండి స్థానిక కరెన్సీ 9.9% క్షీణించడంతో, కరెన్సీ మార్కెట్‌లో భారత రూపాయి గత 14 ఏళ్లలో అత్యంత దారుణమైన ఆర్థిక పతనాన్ని చవిచూసింది.ఇదిలా ఉండగా, యెమెన్‌కు చెందిన హౌతీలు ఇజ్రాయెల్‌పై క్షిపణులను ప్రయోగించడం, అలాగే ఇరాన్ చమురును స్వాధీనం చేసుకోవాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చెప్పడంతో చమురు ధరలు పెరిగాయి. మే డెలివరీకి సంబంధించిన బ్రెంట్ క్రూడ్ 3.2% పైగా పెరిగి బ్యారెల్‌కు వి116.12కు చేరుకోగా, యూఎస్ వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్ ఫ్యూచర్స్ 3.4% పెరిగి బ్యారెల్‌కు వి102.96కు చేరుకున్నాయి. మరోవైపు, యూరప్ స్టాక్స్ పడిపోయి, పాన్-యూరోపియన్ స్టాక్స్ 600 సూచీ 0.3% నష్టంతో ప్రారంభమైనప్పటికీ, నష్టాలను పూడ్చుకుని 0.1% లాభంతో ట్రేడ్ అయింది. ఎఫ్టీఎస్ఈ 100 సూచీ 0.55% పెరగగా, జర్మనీకి చెందిన డీఏఎక్స్ 0.22% నష్టపోయింది.

# నక్సలిజం దాదాపు అంతమైంది

## మిగిలినవారు జనజీవన స్రవంతిలో కలవాల్సిందే



- కేంద్రహోంశాఖమంత్రి అమిత్ షా


**టి మీడియా, మార్చి 30, ఢిల్లీ బ్యూరో :**

ఆయుధాలను చేపట్టే వారిని కేంద్ర ప్రభుత్వం వదిలిపెట్టబోదని కేంద్రహోంశాఖమంత్రి అమిత్ షా హెచ్చరించారు. నక్సల్స్ అందరూ ఆయుధాలు వీడి జనజీవనంలో కలవాల్సిందేనని తేల్చిచెప్పారు. నక్సలిజం నిర్మూలనపై లోక్‌సభలో ప్రసంగించిన కేంద్ర హోం మంత్రి బస్తర్‌లో నక్సలిజం దాదాపు అంతమైందని తెలిపారు. బస్తర్‌లో ప్రతి గ్రామంలో పాఠశాల ఏర్పాటు చేశామన్న అమిత్ షా, తెలంగాణలో అనేకమంది నక్సల్స్ నేతలు లొంగిపోయారని గుర్తు చేశారు.

నక్సల్స్ రహిత దేశంగా భారత్‌ను మార్చామని అమిత్ షా వెల్లడించారు. కాంగ్రెస్ 60 ఏళ్లు అధికారంలో ఉన్నా ఆదివాసీల జీవితాల్లో మార్పు రాలేదని విమర్శించారు. ఎన్?డీఏ వచ్చాకే ఆదివాసీ, గిరిజన గ్రామాల్లో రోడ్లు, తాగునీరు, విద్యుత్ సౌకర్యాలు వంటి మౌలిక వసతులు కల్పించినట్లు తెలిపారు. గిరిజన యువకులకు ఉపాధి కల్పించామని చెప్పారు. నక్సలిజంపై పోరులో ప్రజలు కూడా తమకు అండగా నిలిచారని వివరించారు. ఎందరో భద్రతా సిబ్బందిని నక్సలైట్లు పొట్టనపెట్టుకున్నారన్న అమిత్ షా దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన సైనికులకు శ్రద్ధాంజలి ఘటిస్తున్నామని తెలిపారు.

**ప్రాణాలు తీసే హక్కు నక్సల్స్?కు ఎక్కడిది..?**

మనం ప్రజాస్వామ్య దేశంలో ఉన్నాం, రాజ్యాంగాన్ని స్వీకరించాం. ఆయుధాలు చేపట్టి ప్రజల ప్రాణాలు తీయాలని ఏ సిద్ధాంతాలు చెప్పాయి? ప్రజల ప్రాణాలు తీసే హక్కు ఎవరికీ లేదని నక్సల్స్ గ్రహించాలి. స్కూళ్లు, బ్యాంకులు, ఆస్పత్రులు తగులబెట్టేవారి వల్ల అభివృద్ధి ఎలా సాధ్యం? ఆయుధాలు చేతుల్లోకి తీసుకోవడం ఏ సమస్యకూ పరిష్కారం కాదు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల నుంచే నక్సలిజం అభివృద్ధి చెందింది. ఇందిరాగాంధీ వల్లే మావోయిస్టు పార్టీ అన్ని ప్రాంతాలకూ విస్తరించింది. సైనిక బలగాలు, పోలీసులు, స్టేషన్లపై దాడి చేసి వాళ్లు ఆయుధాలు దోచుకెళ్లారు. నక్సల్స్ వద్ద ఉన్న వాటిలో 52 శాతం ఆయుధాలు పోలీసుల నుంచి దోచుకెళ్లినవేనని అమిత్ షా పేర్కొన్నారు.ఇప్పుడు ప్రతి ఒక్కరూ అభివృద్ధి గురించే ఆలోచిస్తున్నారని, అయితే మావోయిస్టుల ఎజెండాలో అభివృద్ధి అన్నది లేదని, వారు ఉనికి కోసమే పోరాడుతున్నారని అమిత్ షా పేర్కొన్నారు. నక్సలైట్లను భగత్‌సింగ్, బిర్సాముండా వంటివారితో పోల్చకూడదన్న ఆయన, ప్రజలను చంపేవారు దేశభక్తులు ఎలా అవుతారని ప్రశ్నించారు. నక్సలైట్లు తమ సిద్ధాంతాలను విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నారని, వారికి ఆదర్శం భారతీయులెవరూ కాదని, వారికి మావో ఆదర్శమని అమిత్ షా అన్నారు. ఆయుధాలు చేతుల్లోకి తీసుకోవడం ఏ సమస్యకూ పరిష్కారం కాదని అమిత్ షా స్పష్టం చేశారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల నుంచే నక్సలిజం అభివృద్ధి చెందిందని ఆరోపించారు. ఆయుధాలు చేపట్టి ప్రజల ప్రాణాలు తీయాలని ఏ సిద్ధాంతాలు చెప్పాయని అమిత్ షా నిలదీశారు.



**చిన్న పిల్లలకు తుపాకులు**

నక్సల్స్ చిన్నపిల్లలకు తుపాకులు, ఆయుధ సామగ్రి ఇచ్చారని, ఏజెన్సీ ప్రాంతాల యువతీయువకుల జీవితాలను వారు నాశనం అమిత్ షా ఆరోపించారు. నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో నిరక్షరాస్యత ఎక్కువగా ఉందని, అందుకు కారణం విద్య, వైద్య, మౌలిక వసతులను నక్సల్స్ ధ్వంసం చేయడమే కారణమని పేర్కొన్నారు. రోడ్లు, విద్యుత్ లేకుండా గిరిజన ప్రాంతాలు ఎలా అభివృద్ధి చెందుతాయని ఆయన ప్రశ్నించారు.

**చర్చల ద్వారానే పరిష్కారం**

దేనికైనా చర్చల ద్వారానే పరిష్కారం లభిస్తుందని, తుపాకులతో కాదని అమిత్? షా హితవుపలికారు. మాట్లాడితే ప్రజాస్వామ్యం అంటారు. మరి హింసను ఎలా సమర్థిస్తారు? కాంబోడియా, పెరూ, కొలంబియాలో భయంకర రక్తపాతం జరిగింది. దేశాభివృద్ధికి మావోయిస్టు సిద్ధాంతాలు, విధానాలు తీవ్ర ఆటంకం కలిగిస్తున్నాయి. మావోయిస్టుల రక్తపాత సిద్ధాంతాన్ని ప్రజలంతా వ్యతిరేకిస్తున్నారు. బస్తర్‌లో నక్సల్స్ అనేక ఏళ్లపాటు సమాంతర ప్రభుత్వం నడిపారు. ఆయుధాలు వీడాలని బస్తర్ వెళ్లి పలుమార్లు కోరాం. లొంగిపోయిన నక్సల్స్‌కు పునరావాసం, ఇతర సౌకర్యాలు కల్పిస్తున్నాం. కానీ నక్సల్స్? పలుచోట్ల రైలు బోగీలు తగలబెట్టారు. ప్రజల నుంచి డబ్బు వసూలు చేశారు.



అంతేకాదు ప్రభుత్వ పథకాల అమలును కూడా నక్సలైట్లు అడ్డుకున్నారు. నక్సలిజం అభివృద్ధి కోసం రాలేదు. వామపక్ష భావజాల వ్యాప్తి కోసం వచ్చింది. నక్సలిజాన్ని రూపుమాపిన ఘనత కేంద్ర, రాష్ట్ర పోలీసు బలగాలదే. మావోయిస్టు పార్టీ చైనా నుంచి వచ్చింది. చైనా నుంచి వచ్చిన పార్టీకి ఇక్కడి ప్రజల సమస్యలు ఎలా తెలుస్తాయి? మావోయిస్టు పార్టీ సిద్ధాంతం దేశాభివృద్ధి కాదు. ప్రజల చేత ఎన్నికైన ప్రభుత్వాలపై తిరుగుబాటు చేయడమే వారి సిద్ధాంతం. మావోయిస్టు పార్టీ మూల సిద్ధాంతాలు దారుణంగా ఉంటాయి.

**ఎందుకు ఇన్ని వామపక్ష పార్టీలు?**

'మేం వచ్చిన 12 ఏళ్లలో నక్సలిజాన్ని పూర్తిగా నిర్మూలించాం. రష్యాలో కమ్యూనిస్టులు అధికారంలోకి వచ్చాక ఇండియాలో సీపీఐ ఏర్పడింది. సీపీఐ ఏర్పాటు వెనుక రష్యా కమ్యూనిస్టుల హస్తం ఉందన్న వాదన ఉంది. కమ్యూనిస్టులు ఆంగ్లేయులను కూడా సమర్థించారు. సీపీఐ ఉన్నాక మళ్లీ సీపీఐ (ఎం) ఎందుకు ఏర్పడింది? సీపీఐ, సీపీఎం తర్వాత మళ్లీ మావోయిస్టు పార్టీ ఎందుకు ఏర్పాటైంది? 2004లో కొన్ని కమ్యూనిస్టు గ్రూపులు ఏకమై మావోయిస్టు పార్టీ ఏర్పడింది. అయితే నక్సల్స్‌ను సమర్థించేవారికి మానవత్వమే లేదు. నక్సల్స్ లక్షలమంది తల్లులకు గర్భశోకం కలిగించారు' అని అమిత్? షా అన్నారు.

**అంతా కాంగ్రెస్ వల్లే**

'పేదలకు, పిల్లలకు ఆయుధాలు ఇచ్చినవారు మనుషులే కాదు. సల్వాజుడుం పేరుతో కాంగ్రెస్ పార్టీ అనేక దారుణాలు చేసింది. న్యాయమూర్తిగా పనిచేసిన సుదర్శనరెడ్డి తీర్పును ఖండిస్తున్నాం. జడ్జిలు తమ వ్యక్తిగత సిద్ధాంతాలను వృత్తిలో జోడించకూడదు. మేం వచ్చాక ఏజెన్సీ ప్రాంతాల్లో మొబైల్ టవర్లు నిర్మించాం. గిరిజన ప్రాంతాల్లో బ్యాంకులు, పోస్టాఫీసులు ఏర్పాటు చేశాం. ఏజెన్సీ ప్రాంతాల్లో ఏకలవ్య పాఠశాలలు, ఐటీఐలు, విద్యాలయాలు, ఆస్పత్రులు నిర్మించాం. ఏజెన్సీ ప్రాంతాల్లోని మౌలిక వసతుల కల్పనకు రూ.4 వేల కోట్లు ఖర్చు చేశాం' అని అమిత్? షా పేర్కొన్నారు.

**ఆ ఘనత అంతా మాదే!**

'నక్సల్స్ కార్యకలాపాలు అరికట్టేందుకు 2014 కంటే ముందు ఎలాంటి విధానం లేదు. 2014లో మేం వచ్చాక కేంద్ర, రాష్ట్రాల మధ్య సమన్వయం పెంచాం. నక్సల్స్‌తో పోరాడే అనేక రకాల బలగాల మధ్య సమన్వయం పెంచాం. ఈ మూడేళ్లలో మేం చేపట్టిన చర్యల వల్ల నక్సలిజం బాగా తగ్గింది. నక్సలిజం నిర్మూలనకు అనేక ప్రణాళికలు రచించాం. వ్యూహాత్మకంగా వ్యవహరించి నక్సలిజాన్ని అరికట్టాం. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు నక్సలిజాన్ని పెంచి పోషించాయి. నక్సల్స్ తీవ్ర ప్రభావిత జిల్లాలను 35 నుంచి సున్నాకు తెచ్చాం. మేం ఇచ్చిన పిలుపుతో వేల మంది నక్సల్స్ లొంగిపోయారు. తుపాకులు పట్టుకున్న వారికి తుపాకులతోనే సమాధానం చెబుతాం' అని అమిత్ షా తేల్చిచెప్పారు.తమ ప్రభుత్వం ఆపరేషన్ ఆక్టోపస్, ఆపరేషన్ థండర్‌స్టార్మ్, ఆపరేషన్ చక్రబంధ్ చేపట్టిందని, ఆపరేషన్ బ్లాక్ ఫారెస్ట్ వల్ల తెలంగాణ, ఛత్తీస్‌గఢ్‌లో నక్సలిజం తగ్గిందని అమిత్ షా పేర్కొన్నారు. పలుచోట్ల 45 డిగ్రీల ఉష్ణోగ్రతలోనూ జవాన్లు పోరాటం చేశారని, ఛత్తీస్‌గఢ్‌లో నక్సలైట్ల ఆయుధ తయారీ యూనిట్లు ధ్వంసం చేశారని ఆయన తెలిపారు. మేము చేపట్టిన ఆపరేషన్లలో కీలకమైన నక్సలైట్లలో కొందరు ప్రాణాలు కోల్పోగా, 4వేల మందికి పైగా లొంగిపోయారని, మరో 2వేల మంది నక్సలైట్లను అరెస్టు చేశామని తెలిపారు. లొంగిపోయిన మావోయిస్టులకు ఉపాధి, పునరావాసం కల్పిస్తామన్న ఆయన, మరి నక్సలైట్ల చేతుల్లో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ఎవరు జవాబు చెబుతారు? అని ప్రశ్నించారు. ఏది ఏమైనా నక్సల్స్ బాధితులకు న్యాయం చేసే బాధ్యత కేంద్రం తీసుకుంటుందని ఆయన భరోసా ఇచ్చారు.



## ఏప్రిల్ 1 నుంచి జనగణన

- సహజీవన జంటలకు కుటుంబ హోదా ఇవ్వనున్న కేంద్రం

**టి మీడియా, మార్చి 30, ఢిల్లీ బ్యూరో :**

దేశవ్యాప్తంగా ఏప్రిల్ 1 నుంచి జనగణన-2027 ప్రక్రియ మొదటి దశ ప్రారంభం కానుంది. ఇందులో భాగంగా ఎన్యుమరేటర్లు ఇంటింటికి వెళ్లి ప్రత్యేక మొబైల్ యాప్ ద్వారా హౌజ్ లిస్టింగ్ - హౌజింగ్ సెన్సస్ ను నిర్వహించనున్నారు. వివాహం చేసుకోకుండా చాలాకాలంగా కలిసి ఉంటున్న జంటలను ఇకపై ఒకే కుటుంబంగా గుర్తించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. సహ జీవన జంటలను పెళ్లయిన దంపతులలాగే పరిగణించాలని డిసైడ్ చేసింది. ఈ మేరకు జనగణన నిబంధనల్లో కీలక మార్పులు చేశారు.

తొలిసారిగా ప్రజలకు స్వయంగా తమ వివరాలను సెల్ఫ్ ఎన్యుమరేషన్ పోర్టల్‌లో నమోదు చేసుకునే అవకాశాన్ని ఇచ్చారు. ఈ క్రమంలో ప్రజల సందేహాలను తీర్చేందుకు తరుచుగా అడిగే 33 ప్రశ్నల సమాధానాలను ఆ పోర్టల్‌లో రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా(ఆర్‌జీఐ) పొందుపర్చింది. హౌజ్ లిస్టింగ్ - హౌజింగ్ సెన్సస్ సందర్భంగా ఈ 33 ప్రశ్నలనే ప్రజలను ఎన్యుమరేటర్లు అడగనున్నారు.

**జనగణనలో ప్రజలిచ్చే సమాచారాన్ని ఎవ్వరికీ ఇవ్వం : ఆర్‌జీఐ**

ఈ సందర్భంగా సోమవారం రోజు విలేకరుల సమావేశంలో రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా మృత్యుంజయ్ కుమార్ నారాయణ్ కీలక వివరాలను వెల్లడించారు. జనగణన చట్టం (సెన్సస్ యాక్ట్)లోని సెక్షన్ -15 అనేది అత్యంత కీలకమైందని, దీని ప్రకారం జనగణన వేళ ప్రజలు అందించే సమాచారాన్ని విశ్వసనీయమైనదిగా పరిగణిస్తామని ఆయన తెలిపారు. చివరకు సమాచార హక్కు చట్టం (ఆర్‌టీఐ) కింద కూడా ఆ సమాచారాన్ని తాము బహిర్గతపర్చమని స్పష్టం చేశారు.

కోర్టులో రుజువుగానూ ఆ సమాచారాన్ని అందించమని, ఏ ఇతర సంస్థకూ ఈ వివరాలను అందించమని మృత్యుంజయ్ తేల్చి చెప్పారు. జనగణన ప్రక్రియలో రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు కీలక పాత్ర పోషిస్తాయని ఆయన అన్నారు. క్షేత్రస్థాయిలో జనగణనను నిర్వహించేందుకు యావత్ పాలనా యంత్రాంగాన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు వినియోగిస్తాయని పేర్కొన్నారు. చివరిసారిగా మన దేశంలో 2011లో జనగణన జరిగిందని, ఇది భారత్‌కు స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత జరుగుతున్న 8వ జనగణన అని మృత్యుంజయ్ చెప్పారు.

**ఆర్‌జీఐ మృత్యుంజయ్ చెప్పిన కీలక వివరాలు**

గృహగణన సమయంలో ప్రజలను 33 ప్రశ్నలు అడిగి ఎన్యుమరేటర్లు సమాచారాన్ని నమోదు చేస్తారు.గృహగణన పూర్తయ్యాక, రెండో దశలోనే కుల గణనతో కలిపి జనగణనను నిర్వహిస్తారు.గృహగణన కోసం 19 భాషల్లో ప్రశ్నావళి,జనగణన కోసం సిబ్బందికి దేశవ్యాప్తంగా శిక్షణ కార్యక్రమాలు,

ఈసారి జనగణన అంతా డిజిటల్ రూపంలోనేఉంటుంది.ఇందుకోసం ప్రత్యేక మొబైల్ యాప్

మిగతా 3లో..

# ఆహార కల్తీ నియంత్రణకు సరికొత్త వ్యవస్థ

- కాంగ్రెస్ కనీస మద్దతు ధర చట్టం తెచ్చిందన్న రేవంత్‌రెడ్డి
- అసెంబ్లీ ప్రాంగణంలో మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్ఠి

**టి మీడియా, మార్చి 30, హైదరాబాద్ బ్యూరో :**

హైడ్రా, ఈగల్ తరహాలో ఆహార కల్తీ నియంత్రణకు సరికొత్త వ్యవస్థను తీసుకొస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. దేశంలో రైతుల హక్కులను కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ కనీస మద్దతు ధర చట్టం తెచ్చిందని వెల్లడించారు. ప్రజల ఆకలిని సొమ్ము చేసుకునే వాళ్లను నియంత్రించడానికి ఆనాడు కాంగ్రెస్ పార్టీ పకడ్బందీ చట్టం తీసుకొచ్చిందని గుర్తు చేశారు. హైదరాబాద్ అసెంబ్లీ ప్రాంగణంలో సీఎం మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు.




**మాఫియా పెరిగిపోయింది**

రూపాయి కిలో బియ్యం పథకం విజయభాస్కర్ రెడ్డి హయాంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రారంభించిందని కాకపోతే అది అంతగా ప్రజల్లోకి వెళ్లలేదని రేవంత్ రెడ్డి తెలిపారు. ఆ తరువాత ఎన్టీరామారావు ఈ పథకాన్ని ముందుకు తీసుకెళ్లారని, అది విస్తృతంగా ప్రజల్లోకి వెళ్లిందని, రేషన్ బియ్యం పంపిణీపై ప్రజల్లో మంచి స్పందన వచ్చిందని వివరించారు. నలభై ఏళ్లుగా ఇదే పథకం కొనసాగుతోందని, ఆనాటి నుంచి దొడ్డు బియ్యమే ఇస్తూ వచ్చారని గుర్తు చేశారు. దొడ్డు బియ్యం తినేవారు లేక ఆ బియ్యాన్ని సన్నబియ్యంగా మార్చే మాఫియా పెరిగిపోయిందని ఆరోపించారు. నిత్యావసరాలను అక్రమంగా నిల్వ ఉంచడం హత్యానేరం కంటే ఎక్కువే అని పేర్కొన్నారు.

**86 శాతం ప్రజలు లబ్ధిపొందుతున్నారు**

దొడ్డు బియ్యం ఇవ్వడం ప్రభుత్వానికి ఖర్చు తప్ప, పేదలకు ఉపయోగపడటం లేదని గ్రహించామని, అందుకే పేదలకు తినగలిగే సన్న బియ్యం ఇవ్వాలని నిర్ణయించి సన్నబియ్యం పథకం ప్రారంభించామని సీఎం తెలిపారు. ఇందుకోసం రైతులకు క్వింటాకు రూ.500 బోనస్ అందించి సన్నవడ్లు పండించాలని ప్రోత్సహించామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 3 కోట్ల 39 లక్షలు అంటే 86 శాతం తెలంగాణ ప్రజలు సన్నబియ్యం పథకం ద్వారా లబ్ధిపొందుతున్నారని వివరించారు. భవిష్యత్ లో ఇది 90 శాతం కూడా కావచ్చునని పేర్కొన్నారు.

**విద్యార్థులకు నాణ్యమైన విద్య, పౌష్టిక ఆహారం అందించాలి**

అడిగిన ప్రతి వారికి రేషన్ కార్డు అందించామని, రైతులకు లాభం చేకూర్చడమే కాదని, పేదల ఆకలి తీరుస్తున్నామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. సన్నబియ్యం పంపిణీతో బ్లాక్ మార్కెట్ మాఫియా తగ్గిందని పౌరసరఫరాల మంత్రి, శాఖ సిబ్బంది నిరంతర పర్యవేక్షణతోనే ఇది సాధ్యమైందని కొనియాడారు. నేటితో సన్నబియ్యం పంపిణీకి ఏడాది పూర్తయిందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు, శాసన మండలి సభ్యులకు అసెంబ్లీలో సన్నబియ్యం భోజనం పెట్టామని అన్నారు. తమ నెక్ట్స్ టార్గెట్ విద్యార్థులకు నాణ్యమైన విద్య, పౌష్టిక ఆహారం అందించడమేనని స్పష్టం చేశారు.పంట మార్పిడి విధానంపై రైతులకు అవగాహన కల్పించాలి : అందుకే వరి ఒక్కటే కాదని, ఇతర పంటలను ప్రోత్సహిస్తున్నామని సీఎం తెలిపారు. వాణిజ్య పంటల వైపు రైతులను ప్రోత్సహిస్తున్నామని, పంట మార్పిడి విధానంపై రైతులకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.రావణుడు లేకుంటే రాముడు లేడు : రావణుడు లేకుంటే రాముడు లేడని వ్యాఖ్యానించిన సీఎం రేవంత్‌రెడ్డి రావణుడి కంటే మంచి పనులు చేసేవారే రాముడని అభివర్ణించారు. కేసీఆర్ రావణుడా అని సీఎం రేవంత్‌రెడ్డిని మీడియా ప్రతినిధులు ప్రశ్నించారు. కేసీఆర్ రావణుడా అనే ప్రశ్నకు అనుమానమెందుకని సీఎం జవాబు ఇచ్చారు. కేసీఆర్‌ను బావాబావమరుదులు ఇంట్లో నిర్బంధించారని వ్యాఖ్యానించారు.

## సైనికులకు న్యాయం సులభంగా అందాలి

### వాళ్లు రెండు యుద్ధాలు చేసే పరిస్థితి తీసుకురావద్దు

- సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్



మిగతా 3లో..

## ఏప్రిల్ 1 నుంచి కొత్త ఆర్థిక సంవత్సరం ప్రారంభం

- పాన్, ఇన్‌కమ్ ట్యాక్స్ చట్టం, ట్రైన్ టికెట్ సహా పెద్ద మార్పులు

**టి మీడియా, మార్చి 30, ఢిల్లీ బ్యూరో:**

మరో రెండో రోజుల్లో కొత్త ఆర్థిక సంవత్సరం (2026-27) ప్రారంభం కాబోతోంది. అయితే ఫైనాన్షియల్ ఇయర్? కారణంగా ఏప్రిల్ 1 నుంచి అనేక ఆర్థిక పరమైన మార్పులు రాబోతున్నాయి . ప్రతి కొత్త ఆర్థిక సంవత్సరంలో ఈ మార్పులు సహజమే అయినప్పటికీ.. కొత్త ఇన్?కమ్? ట్యాక్స్? చట్టం, లేబర్ కోడ్స్, రైల్వే టికెట్ క్యాన్సిలేషన్ రూల్స్? వంటి కారణంగా ఈసారి పెద్ద సంఖ్యలో మార్పులు ఉండబోతున్నాయి. కాబట్టి ఈ మార్పుల గురించి ప్రతి ఒక్కరు తెలుసుకోవడం ముఖ్యం. మరి అవేంటో ఇప్పుడు చూద్దాం.

**ఆదాయపు పన్ను చట్టం, 2025**

1961 ఇన్?కమ్? ట్యాక్స్? యాక్ట్? స్థానంలో కొత్త ఆదాయపు పన్ను చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చింది. ఈ క్రమంలోనే ఏప్రిల్ 1 నుంచి కొత్త చట్టం అమల్లోకి రానుంది. సరళమైన

మిగతా 2లో..

# కువైట్ విద్యుత్ కేంద్రంపై ఇరాన్ దాడి

- భారతీయుడు మృతి-స్పందించిన ఎంబసీ

**టి మీడియా, మార్చి 30, ఢిల్లీ బ్యూరో :**

పశ్చిమాసియాలో యుద్ధం మొదలై నెల రోజులు దాటినా ఉద్రిక్తతతలు రోజురోజుకూ తీవ్రరూపం దాలుస్తున్నాయి. అమెరికా- ఇజ్రాయెల్? చేస్తున్న దాడులకు ఇరాన్? కూడా ప్రతిస్పందిస్తోంది. ఆదివారం కువైట్?లో ఇరాన్ చేసిన దాడిలో భారతీయ కార్మికుడు మృతి చెందాడు. దీనిపై భారత రాయబార కార్యాలయం కూడా స్పందించింది. ఆదివారం సాయంత్రం ఇరాన్ దాడుల్లో భాగంగా కువైట్‌లోని ఒక ప్రధాన విద్యుత్, నీటి డీసాలినేషన్ ప్లాంట్‌లోని సర్వీస్ భవనం లక్ష్యంగా మారింది. ఈ దాడిలో భారతీయ కార్మికుడు మృతి చెందగా, భవనానికి భారీ నష్టం వాటిల్లిందని కువైట్ విద్యుత్? శాఖ వెల్లడించింది. దాడి అనంతరం వెంటనే సాంకేతిక, అత్యవసర బృందాలను రంగంలోకి దింపింది. ప్లాంట్ కార్యకలాపాలు కొనసాగేందుకు అవసరమైన చర్యలు చేపట్టడంతో పాటు, భద్రతా సంస్థలతో సమన్వయం చేసుకుని ప్రభావిత ప్రాంతాన్ని సురక్షితం చేసింది.

**స్పందించిన ఎంబసీ**

భారతీయుడి మృతిపై కువైట్?లోని భారత రాయబార కార్యాలయం స్పందించింది. 'కువైట్‌లోని ఒక పవర్? ప్లాంట్?పై జరిగిన దాడి కారణంగా



ఒక భారతీయ పౌరుడు దురదృష్టవశాత్తు మరణించినందుకు, కువైట్‌లోని భారత రాయబార కార్యాలయం తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తోంది. సాధ్యమైనంత మేర పూర్తి సహాయ సహకారాలను అందించేందుకు, రాయబార కార్యాలయం కువైట్ అధికారులతో

మిగతా 3లో..

# అక్రమ నిర్మాణాలపై ఇకపై ఉక్కుపాదమే

- **కఠిన చర్యలకు సిద్ధమవుతున్న సర్కార్**

**టి మీడియా, మార్చి 30, హైదరాబాద్ బ్యూరో :**

హైదరాబాద్ సహా రాష్ట్రంలోని పలు పట్టణాల్లో కూడా అక్రమ నిర్మాణాలు భారీగా పెరిగాయి. గడిచిన ఐదేళ్లలో అక్రమ నిర్మాణాలకు సంబంధించి హైకోర్టులో దాదాపు రెండున్నర లక్షల రిట్ పిటిషన్లు ఉన్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారంటే సమస్య ఎంత తీవ్రంగా ఉందో అర్థమవుతోంది. 2024లో జీహెచ్?ఎంసీ 15 వందలకు పైగా అక్రమ నిర్మాణాలను గుర్తించి, వాటిలో వెయ్యికి పైగా కూల్చి వేసింది. అయినా సమస్య తగ్గలేదు. అనుమతుల ప్రక్రియలో అధికారుల అలసత్వం, అడుగడుగునా పెరిగిపోయిన అవినీతి, చిన్న ప్లాట్లపై పెద్ద పెద్ద భవనాలు నిర్మించడమే అక్రమ నిర్మాణాలు పెరగడానికి ప్రధాన కారణాలుగా కనిపిస్తున్నాయి.



**ఉల్లంఘనలు ఇలా**

జీహెచ్?ఎంసీ ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదుల్లో సగం వరకు వీటికి సంబంధించినవే ఉంటున్నాయి. వీటి కారణంగా నగరంలో నీటి కొరత, డ్రైనేజీ సమస్యలు, ట్రాఫిక్ కష్టాలు తీవ్రమవుతున్నాయి. నిబంధనలు ఉల్లంఘించి అనుమతి లేకుండా నిర్మాణం చేస్తే కూల్చివేత తప్పదని అధికారులు హెచ్చరిస్తున్నారు. అయితే ఉల్లంఘనలు 10 శాతం వరకు ఉంటే 25 శాతం పన్ను జరిమానా, 10 శాతం కంటే ఎక్కువ అయితే 50 శాతం పన్ను జరిమానా వేస్తారు. పూర్తిగా అక్రమ నిర్మాణం అయితే 100 శాతం వరకు పెనాల్టీ వేసేందుకు అవకాశం ఉంది. దీంతో చాలా మంది జరిమానా చెల్లించి నిర్మాణాలు కొనసాగిస్తున్నారు.

**సెక్షన్ 223 కింద క్రిమినల్ కేసు నమోదు**

ప్రభుత్వం ఆధునిక సాంకేతికత ఆధారంగా అక్రమ నిర్మాణాలను ట్రాక్ చేయాలని నిర్ణయించింది. ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు నుంచి నోటీసు, సీలింగ్ సహా నిర్మాణాల కూల్చివేత వరకు పర్యవేక్షణ జరుగుతుంది. అక్రమ నిర్మాణ ఆస్తులను ఈసీలో నమోదు చేయాలని స్టాంపులు-రిజిస్ట్రేషన్ శాఖతో సమన్వయం చేస్తున్నారు. నోటీసులు పట్టించుకోకపోతే బీఎన్?ఎస్? సెక్షన్ 223 కింద క్రిమినల్ కేసు నమోదుతో పాటు 400 శాతం వరకు పెనాల్టీ విధించాలని జీహెచ్?ఎంసీ నిర్ణయించింది. అక్రమ నిర్మాణాలపై వేల సంఖ్యలో కేసులు కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్నాయి.కొంతమంది బిల్డర్లు కోర్టు స్టేలు తెచ్చుకుని నిర్మాణాలు కొనసాగిస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇక్కడే అసలు సమస్య ఉంది. అధికారుల వైఫల్యంపై న్యాయస్థానం తీవ్రంగా స్పందించింది. నోటీసులు ఇచ్చినా అక్రమ నిర్మాణాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయని, అధికారులు కళ్లు మూసుకుని ఉన్నారా లేక ఉద్దేశపూర్వకంగా జాప్యం చేస్తున్నారా అని నేరుగా నిలదీసింది. పునాది తవ్వే దశలోనే ఫిర్యాదు వచ్చినా, పలు అంతస్తులు పూర్తయిన తర్వాత అధికారులు స్పందిస్తున్నారని న్యాయస్థానం గుర్తించింది. బిల్డర్లు, స్థానిక నేతలు, జీహెచ్?ఎంసీ అధికారుల మధ్య అవినీతి కూటమి ఉండడం వల్లనే ఇది సాధ్యమవుతుందని ఏకంగా రాష్ట్ర ఉన్నత న్యాయస్థానమే అనుమానం వ్యక్తం చేసింది.జీహెచ్?ఎంసీ అధికారులపై దాడులు, సోదాలు : 2025-26 కాలంలో జీహెచ్?ఎంసీ అధికారులపై అవినీతి నిరోధక శాఖ విస్తృతంగా దాడులు, సోదాలు నిర్వహించింది. అందులో కూకట్‌పల్లి జోన్ సూపరింటెండింగ్ ఇంజినీర్ చిన్నా రెడ్డి 15 లక్షల లంచం తీసుకుంటూ 2026 ఫిబ్రవరిలో పట్టుబడ్డారు. కాప్రా సర్కిల్ ఏఈఈ లక్షా 20 వేలు, గోల్నాక ఏఈఈ 15 వేలు, సికింద్రాబాద్ అసిస్టెంట్ సిటీ ప్లానర్ 8 లక్షల లంచం తీసుకుంటూ అరెస్టయ్యారు. తనిఖీలో లంచాలు తీసుకున్నారన్న ఆరోపణలపై 27 మంది తాత్కాలిక ఇంజినీర్లను బాధ్యతల నుంచి తొలగించారు. వీరంతా గత బీఆర్?ఎస్? ప్రభుత్వ హయాంలో నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ ద్వారా అవుట్‌సోర్సింగ్ పద్ధతిలో నియమితులయ్యారు.గత ప్రభుత్వ హయాంలో బీఆర్?ఎస్?, ఎల్?ఆర్?ఎస్? పేరున అక్రమ నిర్మాణాలను క్రమబద్ధీకరణ చేయడంతో జరిమానాలు కట్టి తప్పించుకోవచ్చన్న ధైర్యంతో ఎక్కువ అక్రమ నిర్మాణాలు జరిగాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. అయితే గత ప్రభుత్వం తీసుకున్న ఈ విధానం ఉల్లంఘన దారులకు వరమైంది. రాజీపడే విధానాలతో నేడు ఆ సమస్య మరింత జటిలమైంది. ఈ అక్రమ నిర్మాణాలను, అనుమతులు లేని ఫ్లాట్లు కొనుగోలు చేసి న్యాయపరమైన సమస్యల్లో చిక్కుకుంటున్న వారంతా సాధారణ ప్రజలే. బ్యాంకుల నుండి రుణాలు రాక ఇబ్బందులు, మరొకవైపు కూల్చివేత భయంతో నిద్రలేని రాత్రులు గడుపుతున్నారు.

## శ్రీనిధి రికవరీలో చర్యలు తీసుకోవాలి

- **ప్రజావాణిలో ఆర్డీవో సుబ్రహ్మణ్యంకి వినతి**

**టీ మీడియా, మార్చి 30, వనపర్తి బ్యూరో :**



వనపర్తి జిల్లా మదనాపురం మండలం పరిధిలోని 17 గ్రామ పంచాయతీలో గత పది సంవత్సరాలుగా శ్రీనిధి మొండి బకాయిలలో మండల మహిళా సమాఖ్య అధికారులు, బుక్ కీపర్లు వీరి చేతివాటన,నిర్లక్ష్యం వలన కొత్తవారికి రుణాలు అందకపోవడంతో అర్హులైన మహిళ అన్యాయం జరుగుతుంది అని బి.మహేందర్ నాయుడు బీసీ పొలిటికల్ జేఏసీ మదనాపురం మండల అధ్యక్షులు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అవినీతికి పాల్పడ్డారా? రికవరీ చేయడంలో నిర్లక్ష్యం చేస్తున్నారా అన్ని జిల్లా ఉన్నత అధికారులతో పూర్తిస్థాయిలో విచారణ జరిపించి మొండి బకాయిలను రికవరీ చేసి అవినీతి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.పది పదిహేను రోజుల్లో ధాన్యం వరి కొనుగోలు సేకరణ జరుగుతుంది. కావున ఐకెపి, పిఎసిఎస్ సెంటర్లు ఏర్పాటు అవుతాయి అన్ని గ్రామాల్లో ధాన్యం వరి కొనుగోలు కేంద్రాలలో అవినీతికి పాల్పడుతున్న మహిళా సంఘాలు బుక్కీ కిపర్లు రైస్ మిల్లర్ల నుంచి సివిల్ సప్లై వరకు కంప్యూటర్ ఆపరేటర్ వరకు చేతివాట. అవినీతికి పాల్పడుతున్నారు. 2010 నుండి 2025 వరకు మహిళా సంఘాలకు వచ్చే కమిషన్ డబ్బులు డిపాజిట్ చేయడం లేదు. కావున వచ్చిన డబ్బులను ప్రతి మహిళ సంఘానికి అందించడం లేదు. దీనిపై లోతైన విచారణ జరిపించి డబ్బులు అని రికవరీ చేసి అవినీతికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. వనపర్తి జిల్లాలో ప్రజల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతుంది బిసి పొలిటికల్ పొలిటికల్ జేఏసీ పనిచేస్తుందని ప్రజల సమస్యను అవినీతిపై అధికారుల తీరుపై సోమవారం వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ప్రజావాణిలో ఆర్డీవో సుబ్రహ్మణ్యంకి బి.మహేందర్ నాయుడు బీసీ పొలిటికల్ జేఏసీ మదనాపురం మండల అధ్యక్షులు వినతి పత్రం అందజేశారు.

## ప్రజావాణి ఫిర్యాదులు వేగంగా పరిష్కరించాలి

- **జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**టీ మీడియా, మార్చి 30, వనపర్తి బ్యూరో :**



సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్య నాయక్, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, జెడ్పి సీఈవో యాదయ్యతో కలిసి హాజరై ప్రజల నుంచి అర్జీలు, వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలకు పరిష్కారం చూపే బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో 35 దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు, అర్జీలను పరిశీలించి, సత్వర పరిష్కారం చూపేలా సంబంధిత శాఖల జిల్లా స్థాయి అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి, వెంటనే పరిష్కరించేలా తగు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. సీఎం, జిల్లా మంత్రి ప్రజావాణి నుంచి వచ్చిన, పెండింగ్ లో ఉన్న అర్జీలను సైతం వారంలో పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యుల పై దాడిని ఖండించండి

**టీ మీడియా ,మార్చి 30 ,ఆత్మకూరు :**



వనపర్తి జిల్లా ఆత్మకూరు పట్టణ ఆర్యవైశ్య సంగం నిర్మల్ పట్టణంలోని ఎస్వీఆర్ హాస్పిటల్ డాక్టర్ సంతోష్ రాజ్ గుప్తా పై స్థానిక ఎంఐఎం నేతలు హాస్పిటల్ బిల్లు చెల్లింపు విషయంలో గొడవ పెరిగి డాక్టర్ పై దాడి చేశారు. ఈ దాడిని ఖండిస్తూ భవిష్యత్తులో కూడా ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా వారిపై గట్టి చర్యలు తీసుకోవాలని ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (ఆవోప) ఆత్మకూర్ వఆధ్వర్యంలో పట్టణ ఆర్యవైశ్య సంఘ వారు ర్యాలీగా బయలుదేరి మన పట్టణంలోని స్థానిక తాసిల్దార్ కు వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని ఆర్యవైశ్య సంఘ సభ్యులు అధికంగా పాల్గొని విజయవంతం చేశారు.

## బతుకుదెరువు చూపెట్టండి

- **మంత్రికి వినతి పత్రం**

**టీ మీడియా ,మార్చి 30, ఆత్మకూరు:**



వనపర్తి జిల్లా ఆత్మకూర్ మండల కేంద్రంలో రేకుల డబ్బాలను తొలగించే విషయంలో డబ్బా ఓనర్లకు భరోసా ఇచ్చిన రాష్ట్రమంత్రి వాకిడి శ్రీహరి. మున్సిపల్ కేంద్రంలో ఎమ్మార్వో ఆఫీస్ ఎంపీడీవో ఆఫీస్ మార్కెట్ యాడ్ ముందర, ఉన్న రేకుల షాపులను తీసివేయాలని గత వారం రోజులుగా ఆత్మకూరు మున్సిపల్ పాలకవర్గం మరియు ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్ ఈ యొక్క స్థలంలో రోడ్డు విస్తరణ పనులు జరుగుతాయని అందుకు నిర్మించుకున్న రేకుల డబ్బాలను తీసివేయాలని డబ్బా ఓనర్లకు ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి క్వార్టర్స్ లో డబ్బా ఓనర్లు కలిసి మా డబ్బాలను తీసుకొనుటకు కొంత సమయంతో పాటు మా బతుకుతెరువుపై మరో మార్గం చూపించి మా డబ్బాలను తీసివేయాలని మంత్రి వాకిటి శ్రీహరిని కోరారు. అందుకు మంత్రి వాకిటి శ్రీహరి సానుకూలంగా స్పందించి కొంత సమయం ఇచ్చే విధంగా ఆల్టర్నేట్ స్థలాన్ని కూడా చూపించేటట్టు మున్సిపల్ కమిషనర్, పాలకవర్గానికి తెలియజేస్తారని అన్నారు.రోడ్డు విస్తరణ పనులు స్టార్ట్ అవుతున్నాయని తెలిసిన వెంటనే మేమే స్వచ్ఛందంగా షాపులను తీసివేసి అభివృద్ధి పనులకు సహకరిస్తామని మంత్రితో అన్నారు. ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరికి ప్రత్యేక అభినందనలు తెలిపిన డబ్బా ఓనర్లు.

## పౌర హక్కుల దినోత్సవం

**టీ మీడియా, మార్చి 30 ,పెబ్బేరు :**




పెబ్బేరు పట్టణంలోనీ అంబేద్కర్ నగర్ లో కర్రెమ్మ గుడి దగ్గర పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరూ సమానత్వంతో జీవించినప్పుడే రాజ్యాంగ ఆశయాలు నెరవేరుతాయని పౌర హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత అని కుల మత వివక్షలకు తావులేకుండా ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన హక్కులను గౌరవించాలని కోరారు ముఖ్యంగా అణగారిన వర్గాల పట్ల సానుభూతితో వ్యవహరించాలని అంటరానితనం వంటి సామాజిక రుగ్మతలను రూపుమాపేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపు నిచ్చారు ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ సత్యనారాయణ రెడ్డి స్థానిక ఎస్సై దివ్య వైస్ చైర్మన్ సుమిత్ర ఎల్లారెడ్డి వార్డ్ కౌన్సిలర్ కరుణశ్రీ సాయినాథ్ పోలీసు రెవెన్యూ మున్సిపల్

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల అభివృద్ధి

**టీ మీడియా, మార్చి 30 ,పెబ్బేరు :**



పెబ్బేరు మండలం లోని బునియాదిపురం గ్రామంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అమలు చేస్తున్న 99 రోజుల కార్యక్రమం గ్రామంలో విస్తృత స్థాయిలో శుభ్రత కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది .గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా మార్చే లక్ష్యంతో కంప చెట్లు ముళ్ళ పొదలను పూర్తిగా తొలగించడం జరిగింది ఈ చర్య ద్వారా గ్రామంలో పరిశుభ్రతతో పాటు ప్రజల ఆరోగ్య రక్షణకు కూడా ముఖ్యమైన అడుగు వేయబడింది గ్రామ అభివృద్ధి ప్రజా ఆరోగ్యం ప్రజా శ్రేయస్సు పట్ల నిబద్ధతతో ముందుకు నడిపిస్తున్న గ్రామ సర్పంచ్ వజగౌని విజయ్ గౌడ్ పంచాయతీ కార్యదర్శి కరుణాకర్ రెడ్డి వార్డు మెంబర్లు వనం సహదేవుడు అలిమా మాబు గుడిసె రాజు మారమని రమేష్ గుంటి సత్యం బిఆర్ఎస్ మండల అధ్యక్షులు వనం రాములు గ్రామ అధ్యక్షులు మేకల గోవిందు గ్రామస్తులు మేకల మురళీధర్ లక్ష్మీనారాయణ వనం ఏసన్న అంబటి రాముడు ప్రత్యక్షంగా పాల్గొని పనులను పర్యవేక్షించారు వారి ఆధ్వర్యంలో గ్రామ అభివృద్ధి దిశగా మరిన్ని కార్యక్రమాలు కొనసాగుతుండటం గర్వకారణం.

# డ్రైవింగ్ లైసెన్స్ జారీలో సమూల మార్పులు

- **ఇకపై ఈ 6 మాడ్యూల్స్ టెస్టులు పాస్ అవాల్సిందే**

**టి మీడియా, మార్చి 30, హైదరాబాద్ బ్యూరో :**

అతివేగం, నిర్లక్ష్యం, రోడ్డు భద్రతపై అవగాహన లేని డ్రైవింగ్ తో రోడ్డు ప్రమాదాలు భారీగా పెరుగుతున్నాయి. వాటికి చెక్ పెట్టేందుకు రవాణాశాఖ సరికొత్త ఆలోచన చేసింది. డ్రైవింగ్ లైసెన్స్ జారీ విధానంలో సమూల మార్పులు చేయాలని నిర్ణయించింది. ఏప్రిల్ నుంచి కొత్త విధానానికి శ్రీకారం చుట్టనున్నట్లు రవాణాశాఖ అధికారులు పేర్కొంటున్నారు. ఇంతకి కొత్త విధానంలో తీసుకువచ్చిన మార్పులు ఏంటీ? వాటివల్ల వాహనదారులకు ఎటువంటి లబ్ది చేకూరుతుంది? ప్రమాదాల నివారణకు అవి ఏ విధంగా దోహదపడుతాయి? ఆ వివరాలపై ప్రత్యేక కథనం.త్వరలో రోడ్ సేఫ్టీ అవేర్‌నెస్ మాడ్యూల్స్ టెస్ట్ : డ్రైవింగ్ లైసెన్స్ పొందే విధానంలో కీలక మార్పులు తీసుకువస్తూ రవాణాశాఖ కొత్త విధానాన్ని అమలులోకి తీసుకురాబోతుంది. డీఎల్? విధానంలో ప్రస్తుతం ఎల్?ఎల్?ఆర్? పరీక్ష, శాశ్వత డ్రైవింగ్ పరీక్ష అనే రెండంచెల విధానంలో కొనసాగుతోంది. వీటికి అదనంగా ఆన్ లైన్ రోడ్ సేఫ్టీ అవేర్‌నెస్ మాడ్యూల్స్ టెస్ట్ తీసుకురాబోతుంది. ఈ నూతన విధానాన్ని ఏప్రిల్ తొలివారం నుంచి ప్రవేశపెట్టనున్నట్లు అధికారులు తెలిపారు. ఇకపై ఎల్?ఎల్?ఆర్?కు దరఖాస్తు చేసుకునే ముందు ఆన్‌లైన్ రోడ్ సేఫ్టీ అవేర్‌నెస్ మాడ్యూల్ టెస్ట్‌ను తప్పనిసరి చేయనున్నట్లు రవాణాశాఖ ప్రకటించింది.



**టెస్ట్‌లో ఆరు మాడ్యూల్స్**

రోడ్ సేఫ్టీ టెస్ట్‌లో ఆరు మాడ్యూల్స్ ఉంటాయి. ఒక్కోటీ 30 నిమిషాల పాటు ఉంటుంది. అన్నింటికీ కలిపి మూడు గంటల పాటు రహదారి భద్రత అవగాహన శిక్షణతో కూడిన పరీక్ష ఉంటుంది. ఈ పరీక్షకు అభ్యర్థులు ఎక్కడికీ వెళ్లాల్సిన అవసరంలేదు. కెమెరా ఉన్న ల్యాప్‌టాప్, డెస్క్‌టాప్ కంప్యూటర్‌తో ఇంటి నుంచి నేరుగా పరీక్ష రాయవచ్చు. లేదంటే డ్రైవింగ్ స్కూల్ సెంటర్ నుంచి పరీక్షకు హాజరు అయ్యే అవకాశాన్ని రవాణాశాఖ పరిశీలిస్తుంది. పరీక్ష పూర్తయ్యాక అభ్యర్థికి ప్రత్యేక సర్టిఫికెట్ నంబర్ ఇస్తారు. అది అందగానే లెర్నర్ లైసెన్స్ టెస్ట్ కు దరఖాస్తు చేసుకునే అర్హత లభిస్తుందని రవాణాశాఖ అధికారులు పేర్కొంటున్నారు.రవాణా శాఖలో ఇప్పుడు తెలంగాణ కూడా ఆల్? ఇండియా లెవెల్?లో వాహన్? సారథి పోర్టల్?లోకి మనం ఎంటర్? అయ్యాము. దీనిలో ఎవరైనా లెసెన్సు విధానం అప్లై చేసుకున్నప్పుడు వారు స్లాట్? బుక్? చేసుకునే ముందు వాళ్లకు రోడ్డుకు సంబంధించిన సిగ్నల్స్?, రూల్స్?, రెగ్యులేషన్స్ కానీ వాళ్లకు ఒక వీడియో చూపించడం జరుగుతుంది" - సురేష్ రెడ్డి, మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్(రవాణాశాఖ ఏం చెబుతోందంటే? : రోడ్ సేఫ్టీ టెస్ట్ లో గతంలో జరిగిన రహదారుల ప్రమాదాలను, డ్రైవింగ్ లో చేసే పొరపాట్లను వీడియోల రూపంలో రవాణాశాఖ చూపిస్తుంది. రోడ్డుపైకి వాహనంతో ఎలా వెళ్లాలి? మిర్రర్ ఎలా సెట్ చేసుకోవాలి? ముందు వెళుతున్న వాహనాలను ఎలా ఓవర్ టేక్ చేయాలి? తదితర అంశాలపై అవగాహన కల్పిస్తారు. ప్రమాదాలు ఎలా జరిగాయి? ఎవరి తప్పిదం ఉంది? బాధితులకు జరిగే నష్టం ఆయా కుటుంబాలపై ప్రభావం ఎలా ఉంటుంది? వంటి విషయాలను ప్రత్యక్ష ఉదాహరణలతో చూపిస్తారు. కొత్తగా డ్రైవింగ్ నేర్చుకునేవారు అలాంటి తప్పులేమి చేయకుండా ఈ విధానం ఉపకరిస్తుందని అధికారులు అంచనావేస్తున్నారు. ప్రతి మాడ్యూల్ కు చిన్న పరీక్ష కూడా ఉంటుంది అని అంటున్నారు. ఈ పరీక్షలు కఠినంగా మాత్రం ఉండవని సులభంగానే పాస్ అవుతారని రవాణాశాఖ చెబుతోంది.ఇలా చేస్తే ప్రమాదాలు తగ్గ అవకాశం : లక్షల మంది డ్రైవింగ్ లైసెన్స్ తీసుకుంటున్నా ప్రమాదాలు మాత్రం జరుగుతున్నాయి. అందుకే సమూల మార్పులతో సరికొత్త డ్రైవింగ్ లైసెన్స్‌ను అందుబాటులోకి తీసుకురావాలని అధికారులు నిర్ణయించారు. నూతన విధానంలో డ్రైవింగ్ లైసెన్స్ పొందడం కఠినంగా ఉంటుందని అయితే రోడ్డు ప్రమాదాలను వీలైనంతా తగ్గించే అవకాశం ఉంటుందని అధికారులు భావిస్తున్నారు.

# టీడీఎంఎఫ్ లోగో ఆవిష్కరణ

- **కమిటీల ఎన్నికలు**

**టి మీడియా, మార్చి 30,ఖమ్మం :**




తెలుగు డిజిటల్ మీడియా ఫెడరేషన్ ఆధ్వర్యంలో లోగో ఆవిష్కరణతో పాటు వివిధ స్థాయి కమిటీల ఎన్నికలు సోమవారం ఖమ్మం ప్రెస్ క్లబ్‌లో ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ సందర్భంగా ఖమ్మం ప్రెస్ క్లబ్ డిజిటల్ మీడియా కమిటీ కన్వీనర్లుగా జె. గోపి, రాం బ్రహ్మం, బి. శ్రీనివాస్, కవిత, రమణ కుమార్‌లను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. అలాగే, పాలేరు నియోజకవర్గ కన్వీనర్‌గా గొపే వెంకన్నను నియమించారు. ఖమ్మం నియోజకవర్గ కన్వీనర్లుగా భానోత్ శ్రీనివాస్, కవిత, రమణ కుమార్‌లను ఎంపిక చేశారు.వైరా నియోజకవర్గ కన్వీనర్లుగా రాము, భాగం నాగేశ్వరరావు, మధిర నియోజకవర్గ కన్వీనర్లుగా అంజయ్య, చేడే అయ్యప్పలను నియమించారు.ఇల్లందు నియోజకవర్గ కన్వీనర్‌గా చంద్రశేఖర్‌ను ఎంపిక చేశారు.ఈ కార్యక్రమంలో డిజిటల్ మీడియా ప్రతినిధులు, జర్నలిస్టులు పాల్గొన్నారు

## ఏప్రిల్ 1 నుంచి కొత్త ఆర్థిక సంవత్సరం ప్రారంభం

**(మొదటిపేజీ తరువాయి..)**

భాషలో ఈ చట్టాన్ని రూపొందించారు. అయితే పన్నులు, పన్ను శ్లాబులు ఎటువంటి మార్పుల్లో లేవు. అవి యథాతథంగా కొనసాగుతాయి.

ట్యాక్స్ ఇయర్ : గతంలో పన్నుల విషయంలో ఫైనాన్షియల్ ఇయర్, అసెస్‌మెంట్ ఇయర్‌గా అని వేర్వేరు పేర్లు ఉపయోగించేవారు. దీంతో పన్ను చెల్లింపుదారులు గందరగోళానికి గురయ్యేవారు. ఇకపై ఆ కన్ఫ్యూజన్ లేకుండా ఏప్రిల్ 1 నుంచి మార్చి 31 వరకు ఉండే కాలాన్ని ట్యాక్స్ ఇయర్‌గా వ్యవహరించనున్నారు.

పాన్‌కు దరఖాస్తు నిబంధనలు: పాన్?కు సంబంధించిన కూడా ఏప్రిల్? 1 నుంచి పలు కీలక మార్పులు రానున్నాయి.

**అవి అదనపు పత్రాలు అవసరం :** సాధారణంగా పాన్ కార్డు పొందాలంటే ఆధార్ కార్డు ఒక్కటి సరిపోయేది. అయితేఏప్రిల్? 1 నుంచి ఈ రూల్?మారనుంది. పాన్? కార్డు కావాలంటే ఇకపై ఓటర్ ఐడీ, పాస్‌పోర్ట్, బర్త్ సర్టిఫికెట్ వంటి అదనపు పత్రాలు సమర్పించాల్సి ఉంటుంది.

**రూ.10 లక్షలు దాటితే :** ఒక ఆర్థిక సంవత్సరంలో అకౌంట్?లో రూ.10 లక్షలు లేదా అంతకంటే ఎక్కువ నగదును ఒకేసారి లేదా విడతల వారీగా డిపాజిట్? చేసినా, విత్? డ్రా చేసుకున్నా పాన్ వివరాలు తప్పనిసరి. ప్రస్తుతం ఒక రోజులో రూ.50 వేలు దాటితేనే పాన్ అడుగుతున్నారు.

**ఆ లావాదేవీలపై కూడా :** ఇళ్లు, స్థలాల కొనుగోలు, అమ్మకం, గిఫ్ట్? లేదా ఉమ్మడి డెవలప్‌మెంట్ ఒప్పందాల విషయంలో ట్రాన్సాక్షన్? విలువ రూ.20లక్షలు దాటితే ఇకపై అంటే

ఏప్రిల్? 1 నుంచి పాన్ తప్పనిసరికానుంది. ప్రస్తుతం ఈ పరిమితి రూ.10 లక్షలుగా ఉంది.

**బండి కొనుగోలు :** టూవీలర్? సహా ఏ మోటారు వాహనమైనా, దాని ధర రూ.5 లక్షలు మించితే కొనుగోలుదారుడు పాన్ సమర్పించాల్సి ఉంటుంది. పాత చట్టంలో ద్విచక్ర వాహనాలకు ఈ నిబంధన లేదు.

ఆ చెల్లింపులకు ఇకపై హోటళ్లు లేదా రెస్టారెంట్ల బిల్లులు, కన్వెన్షన్ సెంటర్లు, ఈవెంట్ మేనేజ్‌మెంట్ సంస్థలకు చేసే ట్రాన్సాక్షన్స్? రూ.లక్ష దాటితే పాన్ వివరాలు అందించాలి. ప్రస్తుతం హోటల్, రెస్టారెంట్ బిల్లు రూ.50 వేలు దాటితే పాన్ ఇవ్వాల్సి వస్తోంది.

**బీమా విషయంలో కూడా :** ప్రస్తుతం బీమా పాలసీ కొనుగోలు చేసేటప్పుడు వార్షిక ప్రీమియం రూ.50వేలు దాటితే మాత్రమే పాన్ అడిగేవారు. ఏప్రిల్? 1 నుంచి ఇందులో కూడా మార్పు రానుంది. దాని ప్రకారం ప్రతి పాలసీకి పాన్ సమర్పించడం తప్పనిసరి. హెచ్‌ఆర్ఏ 50 శాతం: హౌజ్? రెంట్? అలవెన్స్ ?(హెచ్‌ఆర్ఏ) కింద తమ బేసిక్? పేలో 50% పన్ను మినహాయింపు పొందే నగరాల జాబితాను కేంద్రం పెంచింది. అయితే హెచ్‌ఆర్ఏ కింద మినహాయింపులు పొందాలంటే అద్దెదారు, ఇంటి యజమాని మధ్య ఉన్న అద్దె ఒప్పందం/సంబంధ వివరాలు వెల్లడించడం తప్పనిసరి. పాన్ వివరాలు కూడా ఇవ్వాలి. ఇది కూడా పాత పన్ను విధానం ఎంపిక చేసుకున్నవారికే!

**రైలు టికెట్ క్యాన్సిలేషన్ రూల్స్** రైల్వే టికెట్‌కు సంబంధించిన క్యాన్సిలేషన్ రూల్స్? మారాయి. రైలు బయలుదేరడానికి 8 గంటల లోపల టికెట్‌ను రద్దు చేస్తే ఎలాంటి రీఫండ్ రాదు. అలాగే, రైలు స్టార్ట్? కావడానికి 24 గంటల ముందు నుంచి ఎనిమిది గంటల మధ్య ఎప్పుడైనా టికెట్?ను క్యాన్సిల్? చేసుకుంటే 50%, 72-24 గంటల మధ్య టికెట్లు రద్దు చేసుకుంటే 25% మొత్తాన్ని మినహాయిస్తారు. రైలు బయల్దేరడానికి కనీసం 72 గంటల సమయం ఉన్నప్పుడు క్యాన్సిల్? చేసుకుంటే క్యాన్సిలేషన్ రుసుములు మినహాయించుకుని మిగిలిన మొత్తాన్ని రీఫండ్? చేస్తారు.టేక్ హోమ్ తగ్గే అవకాశం?: కొత్త లేబర్ కోడ్ నిబంధనల ప్రకారం ఒక ఉద్యోగి బేసిక్ శాలరీ మొత్తం జీతంలో (జుజ) కనీసం 50% ఉండాలి. ఫ్యూచర్ అండ్ ఆప్షన్స్‌పై ఞు పెంపు: ఫ్యూచర్స్‌పై సెక్యూరిటీస్ లావాదేవీల పన్ను (ఎస్‌టీటీ) 0.02 శాతం నుంచి 0.05 శాతానికి, ఆప్షన్స్ ప్రీమియం, ఆప్షన్స్‌పై ఎస్‌టీటీ 0.01 శాతం నుంచి వరుసగా 0.15శాతం, 0.125 శాతానికి పెంచుతూ బడ్జెట్‌లో నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. ఏప్రిల్ 1 నుంచి ఎఫ్అండ్ఓ ట్రేడర్లపై ఈ ప్రభావం పడనుంది.గ్యాస్? ధరలు సవరించే అవకాశం: మార్చి నెలలో ఇంట్లో వాడే వంటగ్యాస్ సిలిండర్ రూ.60, వాణిజ్య సిలిండర్ రూ.114.5 చొప్పున పెంచింది. ఏప్రిల్ 1న కూడా కేంద్రం ఎల్‌పీజీ సిలిండర్ ధరలమరోసారి సవరించే అవకాశం ఉంది.

## తెలుగు డిజిటల్ మీడియా ఫెడరేషన్ (TDMF)

### ఉద్దేశాలు/ విధానాలు / నిర్మాణం

**1. ఉద్దేశాలు**

TDMF అనేది కేవలం డిజిటల్ మీడియాకు వేదిక మాత్రమే. ఏ యూనియన్‌లో ఉన్న డిజిటల్ మీడియా వారు కూడా ఇందులో సభ్యులుగా చేరవచ్చు.

ప్రెస్ క్లబ్ కమిటీలు ఇప్పటికే ఉన్న క్లబ్‌లు, కమిటీలపై పెత్తనం లేదా అధిపత్యం కోసం కావు.

క్లబ్‌లు ప్రెస్ మీట్లు నిర్వహించేటప్పుడు లేదా ప్రెస్ నోట్లు ఇవ్వాలనుకుంటే, డిజిటల్ మీడియా సేవలు అవసరమైనప్పుడు సహకారం అందించడం ప్రధాన లక్ష్యం.

**2. ఫెడరేషన్ (వేదిక) విధానం**

నైపుణ్యమైన జర్నలిజాన్ని డిజిటల్ మీడియా ద్వారా సభ్యులకు అందించడానికి అవసరమైన సహకారం.

స్వీయ నియంత్రణ పద్ధతులు పాటించే విధంగా శిక్షణ మరియు మార్గదర్శకత్వం అందించడం.

సాధ్యమైనంత వరకు ఉచిత సేవలు ఇవ్వకుండా, పోటీ తత్వం లేకుండా, గౌరవప్రదంగా వ్యవహరించే విధానం.

అయితే మానవీయ కోణాల అంశాలకు ఉచిత సేవలు అందించడం.

ఐటి ఎథిక్స్ కోడ్ 2021కు అనుగుణంగా పనిచేయడం మరియు కార్డ్ జర్నలిస్టులు (ముసుగుదారులు)ను దూరంగా ఉంచడం.

కొత్తగా డిజిటల్ మీడియాలోకి వచ్చే వారికి సహకారం అందించడం.

**3. ఫెడరేషన్ నిర్మాణం**

సభ్యులుగా చేరినవారు ఓటర్లుగా ఉంటారు.

ఆయా స్థాయిలో ప్రెస్ క్లబ్ కమిటీలు మరియు ఫెడరేషన్ కమిటీలు ఎన్నికల ద్వారా ఏర్పడతాయి.

ఫెడరేషన్ కమిటీ అన్ని విషయాల్లో ప్రధాన (సుపీరియర్) అధికారం కలిగి ఉంటుంది.

ఈ కమిటీ ఆమోదంతోనే అనుబంధ కమిటీలు పనిచేస్తాయి.

ఎన్నికల నిర్వహణ కోసం డిజిటల్ మీడియాతో సంబంధం లేని ఇద్దరిని ఎన్నికల అధికారులుగా కమిటీ నియమిస్తుంది.

**4. సభ్యత్వ అర్హత**

ఈ పేపర్ / న్యూస్ వెబ్‌సైట్ నిర్వాహకులు లోగో వినియోగం చేసే ప్రతి యూట్యూబర్లు.

## జెఎస్ఎస్ జిల్లా జనరల్ సెక్రెటరీగా వేణుగోపాల్ రెడ్డి

**టీ మీడియా, మార్చి 30, రామకృష్ణాపూర్:**



మంచిర్యాల జిల్లా లోని కిడ్స్ ప్లే స్కూల్ ఆవరణంలో నిర్వహించిన జె ఎస్ ఎస్ జిల్లా స్థాయి కార్యవర్గ సమావేశం,జిల్లా కమిటీ ఎన్నికను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన జర్నలిస్టు మిత్రులు పాల్గొని మంచిర్యాల జిల్లా జనరల్ సెక్రెటరీ గా మారేపల్లి వేణుగోపాల్ రెడ్డి ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

# దుర్వాసనాల మధ్య బెంబేలుతున్న ప్రయాణికులు

## చెడిపోయిన మూత్రశాలలు, మరుగుదొడ్లు

- చిత్తశుద్ధి లేని ఆర్టీసీ అధికారులు

**టీ మీడియా, మార్చి 30, వనపర్తి బ్యూరో :**

వనపర్తి జిల్లా వనపర్తి మున్సిపల్ పరిధిలో గల కొత్త బస్టాండ్ లో గల మూత్రశాలలు, మరుగుదొడ్లు గత కొన్ని నెలల క్రితం చెడిపోయి, మూత్రశాలల, మరుగుదొడ్ల వల్ల బస్టాండ్ లో దుర్వాసనల మధ్య ప్రయాణికులు కొట్టుమిట్టాడుతున్నారు. గతంలో పత్రికలో కథనం ప్రచురించినప్పటికీ తూతూ మంత్రంగా మరమ్మత్తులు చేయడంతో మళ్లీ యధాస్థితికి చేరుకుంది. వనపర్తి బస్టాండ్ నుండి ప్రయాణికులు హైదరాబాద్, కర్నూల్, గద్వాల, కోల్లాపూర్, నాగర్ కర్నూల్, మహబూబ్నగర్, ఆత్మకూర్, వరకు కొత్త బస్టాండ్ నుండి తదితర ప్రాంతాలకు నిత్యం ప్రయాణికులు వెళుతుంటారు. కొత్త బస్టాండ్ నిరంతరము ప్రయాణికులతో రద్దీగా ఉంటుంది. గతంలో బస్టాండ్ లో మూత్రశాలలు, మరుగుదొడ్లు ఇదే పరిస్థితి నెలకొనగా తూతు మంత్రంగా మరమ్మతులు చేయించి చేతులు దులుపుకున్నారని ఆరోపణలు వెలువెత్తు తున్నాయి. గత ఎనిమిది నెలలుగా కొత్త బస్టాండ్ లో మరుగుదొడ్లులో రెండు పూర్తిస్థాయిలో చెడిపోవడం, మురికి నీరు నిల్వ ఉండటంతో ప్రయాణికులు దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వాలు మారిన, పాలకులు మారిన అధికారులలో చిత్తశుద్ధి లేకపోవడం, పర్యవేక్షణ సరిగా లేకపోవడం, వల్ల మూత్రశాలలకు మరుగుదొడ్లకు మోక్షం లభించేదన్నడు అని ప్రయాణికులు, స్థానికులు వాపోతున్నారు. అంతే కాకుండా కొత్త బస్టాండ్ లో దూర ప్రాంతాల నుండి వచ్చేవారు బస్సుల కోసం రాత్రి ఒంటిగంట వరకు వేచి ఉంటారు. కాగా అలాంటి కొత్త బస్టాండ్ లో పోకిరిల బెడద, యాచకులు, తాగుబోతులు బస్టాండ్ లోనే ప్రయాణికుల కోసం ఏర్పాటు చేసిన బెంచీలపై తాగుబోతులు, యాచకులు, పోకిరీలు, దొంగలు సైతం పడుకోవడం వల్ల ప్రయాణికులు కూర్చుండ లేక పోతున్నారు. రాత్రి ఆరు గంటలు దాటిందంటే బస్టాండ్ లో ప్రయాణికులు, మహిళా ప్రయాణికులు ఉండాలంటే దొంగల బెడదల వల్ల భయపడుతూ హైదరాబాద్, కడుకుంట్ల, చందాపురం వైపు వెళ్లే బస్సులో వెళ్లడానికి ప్రయాణికులు బస్టాండ్ లో కుర్చీలు లేక నిల్చోని చేయవలసిన పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుతము వృద్ధులైన బస్టాండ్లో మూత్రశాలల వద్ద విధులు నిర్వహిస్తున్న వృద్ధుడు బస్టాండ్ లో పోకిరిల వల్ల, మద్యం సేవకుల వల్ల, యాచకుల వల్ల, నానా ఇబ్బందులకు గురవుతూ విధులు నిర్వహిస్తున్నారు. మరుగుదొడ్ల వద్ద దుర్వాసన వెలువడుతున్న, అధికారులు ఇప్పటివరకు పట్టించుకోక పోవడం వెనుక ప్రయాణికుల పట్ల అధికారులకు చిత్తశుద్ధి





లేకపోవడమేనని పలువురు ప్రయాణికులు, స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఆర్టిసి ఉన్నతాధికారులు ప్రత్యేక చోరవ తీసుకొని బస్టాండ్ లో మూత్రశాలలు, మరుగుదొడ్లు నూతనంగా నిర్మించి, పురుష ప్రయాణికులకు సౌకర్యం కల్పించాలని కోరుతున్నారు. అంతేకాకుండా బస్టాండ్ లో తాగుబోతులు, యాచకులు, పోకిరీలు, దొంగల ను బస్టాండ్ ప్రాంతంలో ఉండకుండ, తాగుబోతులు, పోకిరీలు, దొంగలు సంచరించకుండా పూర్తిస్థాయిలో నైట్ డ్యూటీ చేసేలా ఏర్పాటు చేయాలని, రాత్రివేళ ఇతర ప్రాంతాలకు వెళ్ళలేని వారు పోలీసులు ఏర్పాటు చేయడం వల్ల ఎలాంటి భయాందోళన లేకుండా బస్టాండ్ లో బస్సు వచ్చే వరకు ప్రయాణికులు సురక్షితంగా ఎలాంటి భయాందోళన లేకుండా ఉండేలా అధికారులు చర్యలు చేపట్టాలని ప్రయాణికులు, స్థానికులు, కోరుతున్నారు. అంతే కాకుండా ఎండాకాలం కావడంతో బస్టాండ్ లో శాశ్వతంగా తాగునీటి సౌకర్యం కల్పించాలని ప్రయాణికులు, స్థానికులు కోరుతున్నారు. మూత్రశాలల, మరుగుదొడ్ల వద్ద పోకిరిలకు, తాగుబోతులకు, దొంగలకు భయపడనీ వారిని ఏర్పాటు చేయాలని ప్రయాణికులు, స్థానికులు, కోరుతున్నారు.

**ప్రైవేట్ వాహనాలతో ఇబ్బందులు**

ప్రైవేటు వాహనాలు బస్టాండ్ ప్రాంగణంలో ఇష్టారీతిన నిలుపుతుండటంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ప్రయాణికులు వాపో తున్నారు. ప్రాంగణంలో ఇష్టానుసారంగా ఆటోలు, ద్విచక్రవాహనాలు నిలపడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలి.

**చేతివాటం ప్రదర్శిస్తున్న స్వీపర్లు**

ప్రభుత్వం బస్టాండ్లో మరుగుదొడ్లు వాడే వారికి ఉచితంగా ఏర్పాటు చేసింది. అక్కడ పని చేసే స్వీపర్లు మరుగుదొడ్ల దగ్గర కూర్చొని వచ్చిపోయే ప్రయాణికుల దగ్గర 10 నుంచి 20 రూపాయలు దాకా వసూలు చేస్తున్నారు. ఇవ్వని వారిపై దురుసుగా ప్రవర్తిస్తున్నారు అని ప్రయాణికులు వాపోతున్నారు. మరుగుదొడ్లను శుభ్రం చేయకపోగా ప్రయాణికులను ముక్కుపిండి డబ్బులు వసూలు చేస్తున్నారు అని ప్రయాణికులు తెలిపారు. పురుషుల మరుగుదొడ్లులో రెండు పని చేయకపోగా ఉన్న మూడుతో ప్రయాణికులకు సరిపోవడం లేదు. డోర్లు సరిగ్గా లేకపోవడంతో ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు.

బస్టాండ్లో తాగునీరు వద్ద పరిశుభ్రత పాటించాలి. రోజువారీగా శుభ్రం చేసే చర్యలు తీసుకోవాలి. బస్టాండులో బస్సుల కోసం వేచి ఉండే వారికి ఏర్పాటు చేసిన కుర్చీలు సరిపోవడం లేదు. గంటల పాటు నిలబడి ఉండటంతో ఇబ్బందిగా ఉంటుంది. కాబట్టి కుర్చీలు ఏర్పాటు చేయాలి. ప్రయాణ ప్రాంగణంలో మౌలిక వసతులు కల్పించాలి. బస్టాండ్ ఆవరణలో ప్రైవేటు వాహనాల సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలి. పోలీసులు సహాయంతో వాహనాలు నియంత్రణకు కృషి చేయాలి. ప్రయాణికుల సౌకర్యార్థం ప్రయాణ ప్రాంగణంలో నెలకొన్న సమస్యలను వీలయినంత త్వరలో పరిష్కరించాలి. ఏది ఏమైనా జిల్లా ఆర్టీసీ ఉన్నంత అధికారులు, ఇటు ప్రభుత్వ నేతలు ప్రయాణికుల సౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకొని వెంటనే బస్టాండ్ లో ప్రయాణికులకు కావలసిన అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ప్రయాణికులు, స్థానిక ప్రజలు కోరుతున్నారు.



## చేతి(సందు రాళ్ల) పోటీలు

**టీ మీడియా ,మార్చి 30, ఆత్మకూరు:**

వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం మూలమల్ల గ్రామంలో శ్రీమతి దేశాయి సరళా దేవి 25వ వర్ధంతి సందర్భంగా చేతి(సందు రాళ్ల) పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలో కర్ణాటక రాష్ట్రం నుండి 15 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ప్రతాప్ అనే క్రీడాకారులు 120 కిలోల చేతి సందు రాళ్లు ఎత్తి ప్రథమ బహుమతి గెలుచుకున్నారు.దేశాయి పద్మజా రెడ్డి వనపర్తి జిల్లా కబడ్డీ చైర్మన్ ఆధ్వర్యంలో పోటీల నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ పోటీలకు టెంట్ హౌస్, వంట మాస్టర్ ను పెట్టి చేతిరాళ్ల పోటీదారులకు మరింత ప్రోత్సహిస్తూ ఇటువంటి సేవా కార్యక్రమాలు చేస్తున్న గ్రామస్తులు.ఈ విధంగా మరెన్నో కార్యక్రమాలు చేయాలని కోరుకుంటున్నారు. ఈ సందర్భంగా ములమల్ల సందురాళ్ల పోటీదారులు, మూలమల్ల గ్రామ నాయకులు మరియు ఆత్మకూర్ మండల నాయకులు, సన్నిహితులు జిల్లెల ప్రతాపరెడ్డికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. అభినందనలు తెలిపిన వారిలో దేశాయి పద్మజా రెడ్డి, ములమల్ల గ్రామ సర్పంచ్ రంగారెడ్డి, ఎనుముల కిషోర్, గాడి శేషు, బిఆర్ఎస్ టౌన్ అధ్యక్షుడు టి.జానకి రాములు, మాజీ వార్డ్ మెంబర్ కొత్త బోయ శేఖర్, రఘు, చందు, భారత్ రిపోర్టర్ రవి, అంజి, గిరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సైనికులకు న్యాయం సులభంగా అందాలి

- వాళ్లు రెండు యుద్ధాలు చేసే పరిస్థితి తీసుకురావద్దు
- సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్

**టీ మీడియా, మార్చి 30, లేహ్ :**

దేశ సైనికుల గురించి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ కీలక వ్యాఖ్యలు చేశారు. సైనికులను వారి చట్టపరమైన హక్కుల కోసం సరిహద్దుల్లో ఒకటి, స్వదేశంలో మరొకటి, ఇలా ఒకేసారి రెండు యుద్ధాలు చేసేలా దేశం బలవంతం చేయకూడదని అన్నారు. సైనికులకు మెరుగైన న్యాయ సదుపాయం కల్పించాలని ఆయన పిలుపునిచ్చారు. కేంద్రపాలిత ప్రాంతం లేహ్ జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న సీజేఐ సూర్యకాంత్ ఈ మేరకు వ్యాఖ్యానించారు.న్యాయవ్యవస్థకు, సాయుధ దళాలకు మధ్య ఉన్న పరస్పర సహకార సంబంధాన్ని సీజేఐ సూర్యకాంత్ ప్రముఖంగా ప్రస్తావించారు. న్యాయస్థానాలు రాజ్యాంగ విలువలను కాపాడుతుండగా, ఆ ఆదర్శాలు నిలబడటానికి అవసరమైన పరిస్థితులను సైనికులే సృష్టిస్తారని పేర్కొన్నారు. అలాగే 1962 నాటి రెజాంగ్ లా యుద్ధాన్ని సైతం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ప్రస్తావించారు. మేజర్ శైతాన్ సింగ్ భాటి, 13 కుమావోన్ రెజిమెంట్‌కు చెందిన చార్లీ కంపెనీలోని 114 మంది సైనికుల త్యాగాన్ని ఆయన గుర్తుచేసుకున్నారు.రాజ్యాంగం హక్కులు, గౌరవం, సమానత్వం, న్యాయం గురించి మాట్లాడినప్పటికీ, దేశ ప్రజల కోసం ఆ వాగ్దానాలు నిలబడగలిగే పరిస్థితులను కల్పించిన పూర్తి ఘనత సైనికులకే దక్కుతుంది. ఒక దేశం తన సార్వభౌమత్వాన్ని, స్థిరత్వాన్ని, శాంతిని కాపాడుకోలేకపోతే, ఆ దేశం స్వేచ్ఛ, న్యాయం గురించి అర్థవంతంగా మాట్లాడలేదు. సైనికుల భూ వివాదాన్ని కూడా ఎదుర్కోవచ్చు. ఒక మాజీ సైనికుడు సర్వీసు లేదా సంక్షేమ హక్కుల కోసం ఇబ్బందులు పడొచ్చు. ఒక కుటుంబం పింఛనుకు సంబంధించిన జాప్యాలు, గృహ సమస్యలు, వైవాహిక కలహాలు సంబంధిత వ్యవహారాల్లో అధికార యంత్రాంగం ఉదాసీనతతో వ్యవహరించొచ్చు. దేశం తన సైనికులను ఒకేసారి రెండు యుద్ధాలు చేసే స్థితిలో ఎన్నడూ ఉంచకూడదు. చట్టం సైనికుడి వద్దకే వెళ్లాలి. ఎందుకంటే సైనికుడు ఎల్లప్పుడూ చట్టం వద్దకు వెళ్లలేడు. సైనికులకు న్యాయం సులభంగా అందాలి" అని సీజేఐ సూర్యకాంత్ వ్యాఖ్యానించారు.

**దేశాన్ని కాపాడేవారికి న్యాయ సహాయం అందించాలి**

ఇది కేవలం సైనికుల సానుభూతికి సంబంధించిన విషయం మాత్రమే కాదని, ఒక రాజ్యాంగ విధి అని సీజేఐ సూర్యకాంత్ అభిప్రాయపడ్డారు. దేశ సమగ్రతను కాపాడే వారికి ప్రభుత్వ సంస్థలు సకాలంలో న్యాయ సహాయం అందించాలని పేర్కొన్నారు. అలా చేయలేకపోతే ప్రభుత్వ సంస్థలు తమ నైతిక, రాజ్యాంగ బాధ్యతలను నిర్వర్తించడంలో విఫలమైనట్లేనని అభిప్రాయపడ్డారు. తాను నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ (చీూూూూ) కార్యనిర్వాహక అధిపతిగా ఉన్నప్పుడు రక్షణ సిబ్బంది, మాజీ సైనికులు, వారి కుటుంబ సభ్యులు, పారామిలిటరీ దళాలు, సీఏపీఎఫ్ సభ్యులకు ఉచిత న్యాయ సహాయం, తోడ్పాటు, మద్దతు సేవలను అందించడానికి ప్రారంభించిన 'వీర్ పరివార్ సహాయ యోజన'ను ఈ సందర్భంగా సీజేఐ ప్రస్తావించారు. నల్సా కార్యనిర్వాహక ఛైర్మన్‌గా తాను ఉన్నప్పుడు సాయుధ దళాల కోసం ఈ పథకాన్ని రూపొందించి, అమలు చేయడం తన కెరీర్‌లోని గొప్ప ఘట్టాలలో ఒకటని అన్నారు. ఇప్పటివరకు దేశవ్యాప్తంగా 14,929 మంది లబ్ధిదారులకు సహాయం అందించామని, 34 రాజ్య సైనిక్ బోర్డులు, 404 జిల్లా సైనిక్ బోర్డులతో సహా 438 న్యాయ సేవల క్లినిక్‌లను కార్యాచరణలోకి తెచ్చామని వెల్లడించారు.

## ఏప్రిల్ 1 నుంచి జనగణన

(మొదటిపేజీ తరువాయి..)

వినియోగం, అది 16 భాషల్లో అందుబాటులో ఉంటుంది.

జనగణన రెండు దశల్లో పాల్గొనే సిబ్బంది తమ సొంత మొబైల్ ఫోన్‌ను వాడుకోవాల్సి ఉంటుంది.పౌరులు ఆ మొబైల్ యాప్‌లో స్వయంగా వివరాలు నమోదు చేయొచ్చు.ప్రజలకు మొబైల్ నంబరు ద్వారా ఐడీ జారీ అవుతుంది. దాని ద్వారా వివరాలు నమోదు చేసుకోవచ్చు.జనగణన డేటా లీక్ కాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నాం.ఏప్రిల్ 16 నుంచి నెల రోజుల్లోగా ఆంధ్రప్రదేశ్‌లో గృహ గణనను పూర్తి చేయాలి.

**గృహగణనలో అడిగే ప్రశ్న**

గృహగణన ప్రక్రియలో భాగంగా ప్రజలను తొలుత బిల్డింగ్ నంబర్, సెన్సస్ ఇంటి నంబరు, ఇంటి ఫ్లోర్, గోడలు, పైకప్పు నిర్మాణానికి వినియోగించిన మెటీరియల్ గురించి అడుగుతారు. ఇంటిని ఎలా వినియోగిస్తున్నారు, ఇంటి పరిస్థితి ఎలా ఉంది, ఇంట్లో ఎంతమంది ఉంటున్నారు వంటి ప్రశ్నలు కూడా ఉంటాయి. ఇంట్లో ఉండే వాళ్లలో వివాహితులు ఎంతమంది, ఇంటి పెద్ద ఎవరు? వారి పేర్లు ఏమిటి, ఏ వర్గం వారు, ఇంటి ఓనర్ ఎవరు, ఏయే ఆహారధాన్యాలు తింటారు, ఇంట్లోని కనీస, ఆధునిక సౌకర్యాలు ఏమిటి, ఏ రకం వాహనాలు ఉన్నాయి అనే ప్రశ్నలను అడుగుతారు.

## కువైట్ విద్యుత్ కేంద్రంపై ఇరాన్ దాడి

(మొదటిపేజీ తరువాయి..)

సన్నిహితంగా సమన్వయం చేసుకుంటోంది" అని ఎక్స్?లో పోస్ట్ చేసింది.

**ఇప్పటివరకు 8 మంది మృతి**

ఇటీవల యూఏఈలో ఓ భారతీయుడు మృతి చెందాడు. ఇరాన్ క్షిపణులను యూఏఈ గగనతల రక్షణ వ్యవస్థ అడ్డుకోవడంతో దాని శకలాలు ఓ వీధిలో పడి భారతీయుడు సహా మరో వ్యక్తి ప్రాణాలు కోల్పోయారు. ఇక గల్ఫ్‌లో యుద్ధం మొదలైనప్పటి నుంచి ఇప్పటివరకు సుమారు 8 మంది భారతీయులు ప్రాణాలు కోల్పోయారు. గల్ఫ్ దేశాలపై జరుగుతున్న డ్రోన్, క్షిపణి దాడులు అక్కడ నివసిస్తున్న ప్రవాసులను ఆందోళనకు గురిచేస్తున్నాయి.

**ఇరాన్‌లోని ప్రధాన అణుకేంద్రాలపై దాడులు**

మార్చి 27న ఇరాన్?లోని రెండు ప్రధాన అణుకేంద్రాలపై దాడి జరిగినట్లు ఇంటర్నేషనల్ అటామిక్ ఎనర్జీ ఏజెన్స్ (ఐఏఈఏ) ధ్రువీకరించింది. అరాక్?లోని భారజల రియాక్టర్? ఉత్పత్తి కేంద్రం తీవ్రంగా ధ్వంసమైనట్లు తెలిపింది. ప్రస్తుతం అక్కడ ఉత్పత్తి నిలిచిపోయిందని, అయితే అణుధార్మిక పదార్థాలు ఉన్నట్లు అధికారికంగా ఎటువంటి సమాచారం లేదని పేర్కొంది. మరోవైపు ఈ దాడులను చేసిందని ఇజ్రాయెల్ అని ప్రకటించింది. అలాగే ఉత్తర ఇరాన్‌లోని తబ్రిక్ పెట్రో కెమికల్ కర్మాగారం పైనా దాడి జరిగింది. ఇక్కడ చమురు, గ్యాస్, ప్లాస్టిక్ వంటి కెమికల్ ఉత్పత్తులను తయారుచేస్తున్నారు. ఈ దాడిలో ప్లాంట్ ధ్వంసమైనట్లు సమాచారం.

## క్యాతనపల్లి మున్సిపాలిటీ చైర్మన్ ఎన్నికకు ముహూర్తం

**టీ మీడియా, మార్చి 30, రామకృష్ణాపూర్:**



క్యాతనపల్లి మున్సిపాలిటీ చైర్మన్ ఎన్నికలపై బిఆర్ఎస్ నాయకులు పోరాటం చేసిన విషయం తెలిసిందే ,హైకోర్టు ఆదేశాల ప్రకారం గడువు ముగుస్తున్న నేపథ్యములో షెడ్యూల్ విడుదల చేసిన రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఏప్రిల్ 4 వ తేదీన చైర్మన్ ,వైస్ చైర్మన్ ఎన్నిక జరపనున్నట్టు తెలిపారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ కోర్టు ధిక్కరణపై హైకోర్టు లో రేపు కంటెంప్ట్ ఆఫ్ కోర్ట్ పిటిషన్ వేస్తామని , ప్రభుత్వం,ఎన్నికల కమిషన్ తీరుపై రాష్ట్ర వ్యాప్త నిరసనలకు దిగుతామని మీడియాకు బాల్క సుమన్ తెలిపిన వెంటనే ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేయడం ఆసక్తిగా మారింది.

## డొమెస్టిక్ రూ.2 వేలు-కమర్షియల్ రూ.3 వేలు

- వరంగల్‌లో గ్యాస్ సిలిండర్ల అక్రమ దందా

**టీ మీడియా ,మార్చి 30, వరంగల్ :**



వరంగల్ జిల్లాలో గ్యాస్ సిలిండర్ల అక్రమ రవాణా, నల్లబజారు విక్రయాలు రోజురోజుకు పెరుగుతున్నాయి. గ్యాస్ సరఫరాలో లోపాలు, అధికారుల నిర్లక్ష్యం కలిసి ఈ సమస్యను మరింత తీవ్రంగా మారుస్తున్నాయి. సాధారణంగా మార్కెట్‌లో వాణిజ్య సిలిండర్ ధర రూ.2,166, గృహ వినియోగ సిలిండర్ ధర రూ.984గా ఉండగా, అక్రమంగా వీటిని అధిక ధరలకు విక్రయిస్తున్నారు. వాణిజ్య సిలిండర్‌ను రూ.3,000 వరకు, గృహ సిలిండర్‌ను రూ.2,000 వరకు అమ్ముతూ కొందరు దందా సాగిస్తున్నారు. ఈ పరిస్థితి సామాన్య వినియోగదారులకు తీవ్రమైన ఆర్థిక భారం అవుతోంది.

**సరఫరా లోపాలు**

గ్యాస్ బుకింగ్ చేసిన తర్వాత సకాలంలో డెలివరీ జరగకపోవడం వినియోగదారులకు పెద్ద సమస్యగా మారింది. బుకింగ్ చేసిన 10 నుంచి 15 రోజులు గడిచినా సిలిండర్ ఇంటికి రాని పరిస్థితులు నెలకొన్నాయి. అత్యవసర సమయంలో కూడా గ్యాస్ అందక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ పరిస్థితిని అక్రమ వ్యాపారులు తమకు అనుకూలంగా మార్చుకుని, అధిక ధరలకు సిలిండర్లను విక్రయిస్తున్నారు.

**వాస్తవ సంఘటనలు**

నగరంలోని ప్రశాంత్‌నగర్‌కు చెందిన ఓ వినియోగదారుడు ఈ నెల 17న హెచ్‌పీ యాప్ ద్వారా గ్యాస్ బుక్ చేసుకున్నప్పటికీ, 12 రోజులు గడిచినా ఇప్పటికీ సిలిండర్ అందలేదు. సంబంధిత ఏజెన్సీకి ఫిర్యాదు చేసినా స్పందన లేదు. పౌర సరఫరాల శాఖ అధికారులకు తెలియజేసినా ఎలాంటి చర్యలు కనిపించలేదు. అలాగే రెడ్డి కాలనీకి చెందిన మరో వినియోగదారుడు మార్చి 5న భారత్ గ్యాస్ బుక్ చేసుకున్నారు. మార్చి 18న డెలివరీ అయినట్లు సందేశం వచ్చినప్పటికీ, వాస్తవంగా సిలిండర్ అందలేదు. అనుమానం ఏమిటంటే, ఆ సిలిండర్‌ను మరొకరికి అధిక ధరకు విక్రయించినట్లు తెలుస్తోంది. ఏజెన్సీకి, కాల్ సెంటర్‌కు ఫోన్ చేసినా స్పందన లేకపోవడం వినియోగదారుల అసహనాన్ని పెంచుతోంది.

**ఏజెన్సీల నిర్లక్ష్యం - అధికారుల అలసత్వం :**

నగరంలోని కొన్ని గ్యాస్ ఏజెన్సీలకు పరిమితికి మించి కనెక్షన్లు ఉన్నాయని, వాటి నిర్వహణలో లోపాలు ఉన్నాయని స్వయంగా పౌర సరఫరా శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు అంగీకరిస్తున్నారు. వినియోగదారుల నుంచి ఫిర్యాదులు అధికంగా వస్తున్నప్పటికీ, ఆయా ఏజెన్సీలపై కఠిన చర్యలు తీసుకోవడంలో అధికారులు వెనుకడుగు వేస్తున్నారు. అప్పుడప్పుడు తనిఖీలు చేస్తున్నామని చెప్పినా, వాటి ప్రభావం మాత్రం కనిపించడం లేదు.

**నల్లబజారు దందాకు కారణాలు**

గ్యాస్ కొరత పేరుతో కొందరు అక్రమంగా సిలిండర్లను దాచిపెట్టి, అవసరమైనప్పుడు అధిక ధరలకు విక్రయిస్తున్నారు. సరఫరా వ్యవస్థలో పారదర్శకత లేకపోవడం, డెలివరీ వ్యవస్థలో అవినీతి, ఏజెన్సీలపై సరైన పర్యవేక్షణ లేకపోవడం ఈ సమస్యకు ప్రధాన కారణాలుగా కనిపిస్తున్నాయి. సాంకేతికంగా బుకింగ్ వ్యవస్థ ఉన్నప్పటికీ, దాని అమలు సక్రమంగా జరగకపోవడం సమస్యను మరింత పెంచుతోంది.పరిష్కారానికి అవసరమైన చర్యలు : ఈ సమస్యను నియంత్రించాలంటే అధికారులు కఠిన చర్యలు తీసుకోవడం అత్యవసరం. అక్రమంగా సిలిండర్లను విక్రయిస్తున్న వారిపై కఠినంగా వ్యవహరించాలి. గ్యాస్ డెలివరీ వ్యవస్థను పారదర్శకంగా మార్చి, ప్రతి బుకింగ్‌కు సంబంధించిన వివరాలను వినియోగదారులకు స్పష్టంగా తెలియజేయాలి. ఫిర్యాదులపై తక్షణ స్పందన ఇవ్వడం, బాధ్యులపై చర్యలు తీసుకోవడం ద్వారా ప్రజల్లో విశ్వాసం పెంపొందించాలి.వరంగల్‌లో గ్యాస్ సిలిండర్ల అక్రమ దందా సామాన్య ప్రజల జీవన విధానంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. సరఫరా లోపాలు, అధికారుల నిర్లక్ష్యం కలిసి సమస్యను మరింత క్లిష్టంగా మారుస్తున్నాయి. వినియోగదారుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని తక్షణ చర్యలు తీసుకుంటేనే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం దొరుకుతుంది.

## దేశంలో హైదరాబాద్‌లోనే అధిక ఫీజులు

- ప్రైవేట్ స్కూల్స్ దోపిడీ ఆగేదెన్నడు?

**టి మీడియా, మార్చి 30, హైదరాబాద్ బ్యూరో :**




రాష్ట్రంలోని ప్రైవేట్? స్కూల్స్? ఇష్టారాజ్యంగా పెంచుతున్న ఫీజులను కట్టడి చేసేందుకు నియంత్రణ చర్యలు కేవలం మాటలకే పరిమితమయ్యాయి. గత దశాబ్దకాలంగా సర్కారు కేవలం ప్రకటనలు చేయడం తప్ప ఆచరణలో పెట్టడం లేదు. ఈ మేరకు తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. గత ఏడాదిన్నర కాలంగా పాఠశాల ఫీజులు నియంత్రించేందుకు ఓ కమిటీని నియమిస్తామని రాష్ట్ర ప్రభుత్వం పదే పదే చెబుతూనే ఉంది. ఈ నిబంధనలను అమలులోకి తెచ్చేందుకు బిల్లు సిద్ధమై ఏడాది దాటుతున్నా ఇప్పటికీ శాసనసభలో బిల్లు ప్రవేశపెట్టలేదు. నెల రోజుల కిందటే రుసుముల నియంత్రణ కోసం కమిటీని నియమిస్తామని ప్రభుత్వం మరోసారి ప్రకటించింది. ఇంతలో మరో రెండున్నర నెలల్లో కొత్త విద్యా సంవత్సరం ప్రారంభం కానుంది. ఇక్కడ విశేషమేంటంటే సీబీఎస్?ఈ, ఐసీఎస్?ఈ బోర్డుల పాఠశాలలైతే ఇప్పటికే సీట్లు కూడా ఖరారు చేసి ఫీజుల వసూలు కూడా ప్రారంభించేశాయి.

**కట్టడిపై సాగదీత ఇలా**

తెలంగాణలో 2009 ఆగస్టులో ప్రభుత్వం జారీ చేసిన జీవో-91 ప్రకారం కలెక్టర్లు ఛైర్మన్?గా ఉండే డీఎఫ్?ఆర్?సీలకు ఫీజులను నియంత్రంచే అధికారం లేదని స్పష్టం చేసింది. దానికి బదులుగా రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని కమిటీలకు అధికారం ఉంటుందని సుప్రీంకోర్టు 2016 సెప్టెంబరు 19న తీర్పునిచ్చింది. ఈ నేపథ్యంలో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం ఉస్మానియా విశ్వవిద్యాలయ మాజీ వీసీ తిరుపతిరావు ఛైర్మన్?గా కమిటీని నియమించింది. ఆ కమిటీ డిసెంబర్? 2017న ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. ప్రతి ఏడాది 10 శాతానికి మించకుండా పెంచుకోవచ్చని షరతులు విధించింది. ఆ తర్వాత ఎటువంటి పురోగతి జరగడం లేదు. పాఠశాలల ఫీజుల నియంత్రణ చట్టాన్ని తీసుకురావాలని 2022 జనవరి 17న జరిగిన మంత్రివర్గ సమావేశంలో అప్పటి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దానిపై అదే సంవత్సరం ఏప్రిల్?లో మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించింది. ఆ కమిటీ కూడా ప్రతి ఏడాది 10 శాతం పెంచుకోవచ్చని సర్కారుకు సిఫార్సు చేసినా, దానిపై ఇప్పటికీ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు.ప్రస్తుత అధికారిక ప్రభుత్వం 2023 డిసెంబరులో అధికారంలోకి వచ్చిన తర్వాత ఫీజులను నియంత్రించేందుకు కమిటీని ఏర్పాటు చేస్తామని 2024 సెప్టెంబరులో ప్రకటించింది. రాష్ట్ర విద్యా కమిషన్? తెలంగాణ ప్రైవేట్? అన్ ?ఎయిడెడ్? స్కూల్? రెగ్యులేటరీ అండ్? మానిటరింగ్? కమిషన్? ముసాయిదా బిల్?-2025 పేరిట గత ఏడాది జనవరిలో ప్రభుత్వానికి నివేదికనిచ్చింది. ప్రస్తుతం ఆ కమిషన్? తెలంగాణ విద్యా విధానం-2026 పేరిట ఇచ్చిన నివేదికలో పాఠశాలలు, జూనియర్? కళాశాలల్లో ఫీజుల నియంత్రణను కట్టడి చేసేందుకు, చట్టం చేయాలని సిఫార్సు చేసింది. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రైవేట్? స్కూల్స్? అండ్? జూనియర్? కాలేజెస్? ఫీ రెగ్యులేటరీ అండ్? మానిటరింగ్? కమిషన్? డ్రాఫ్ట్? బిల్లు-2026ను అందజేసింది.అత్యధిక ఫీజులు ఎక్కడంటే ? : దాదాపుగా ఎనిమిదిన్నర ఏళ్ల క్రితం నిర్వహించిన ఓ అధ్యయంలో దేశంలోని అన్ని నగరాల కంటే హైదరాబాద్?లోనే ఫీజులు ఎక్కువగా ఉన్నాయని వెల్లడైంది. దీని ఫలితంగా హైదరాబాద్? స్కూల్? పేరెంట్స్? అసోసియేషన్? పేరిట తల్లిదండ్రులు ఓ సంఘాన్ని ఏర్పాటు చేసి, ఫీజుల నియంత్రణ కోసం దశాబ్దాల కాలంగా పోరాడుతున్నారు. రాష్ట్రంలో ఇంజినీరింగ్? విద్యకు అత్యధిక వార్షిక ట్యూషన్ ఫీజు రూ.1.83 లక్షలు. అదే పాఠశాలల విషయానికి వస్తే దాదాపు రూ.5 లక్షలకు పైగా వసూలు చేసే స్కూళ్లు దాదాపు 10 వరకూ ఉన్నాయి. కొన్ని పాఠశాలలు రుసుములపై నియంత్రణ లేకపోవడంతో 20-30 శాతం కూడా పెంచుతున్నాయి. కొద్ది రోజుల క్రితం పటాన్?చెరు ప్రాంతంలో ఓ పాఠశాల పాఠ్యపుస్తకాల ధరలను రూ.18 వేలకు పెంచింది. అక్కడ తల్లిదండ్రులు నిరసన తెలిపినప్పటికీ అధికారులు దానిని పట్టించుకోలేదు.

## తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు

- నామినేషన్లు దాఖలు చేసిన స్టాలిన్, విజయ్

**టి మీడియా, మార్చి 30, చెన్నై:**

తమిళనాడు ముఖ్యమంత్రిస్టాలిన్ చెన్నైలోని కొళత్తూర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి నామినేషన్ దాఖలు చేశారు. నామ పత్రాలు దాఖలు చేసే సమయంలో ఆయన వెంట పార్టీ కీలక నేతలు ఉన్నారు. రిటర్నింగ్ అధికారి కార్యాలయం నుంచి బయటకు వచ్చిన తర్వాత స్టాలిన్ రోడ్ షో నిర్వహించారు. ప్రజలకు అభివాదం చేస్తూ తనను మళ్లీ ఆశీర్వదించాలని కోరారు. ఈ సందర్భంగా కొళత్తూర్‌లో చేపట్టిన అభివృద్ధి పనులపై ఒక పుస్తకాన్ని విడుదల చేశారు.ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో తన సొంత నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి సారించారు ముఖ్యమంత్రి స్టాలిన్?. ఒకవైపు పరిపాలన వ్యవహారాలు చూస్తూనే, మరోవైపు పార్టీని గెలిపించే బాధ్యతను భుజాన వేసుకున్నారు. అయితే, కొళత్తూర్ నుంచి స్టాలిన్ నామినేషన్ వేయడం ఇది నాలుగోసారి. గతంలో మూడు సార్లు ఈ నియోజకవర్గం నుంచి బరిలో దిగి ఘన విజయం సాధించారు ముఖ్యమంత్రి స్టాలిన్?. నామినేషన్? అనంతరం మాట్లాడిన స్టాలిన్, కొళత్తూర్ ప్రజలు తనకు వరుసగా నాలుగోసారి అఖండ విజయాన్ని అందిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకేకు భారీ విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఇదివరకు జరిగిన ఎన్నికలతో పోలిస్తే తమకు ఈ సారి ప్రజల్లో అపారమైన మద్దతు కనిపిస్తోందని స్టాలిన్? పేర్కొన్నారు. 'ఈసారి విజయం చాలా గొప్పగా ఉంటుంది. దిల్లీకి తమిళనాడు ఎదురు నిలుస్తుంది' అని స్టాలిన్ వ్యాఖ్యానించారు.



**రెండు స్థానాల్లో పోటీ చేయనున్న విజయ్**

మరోవైపు టీవీకే అధినేత విజయ్ కూడా పెరంబూర్? నుంచి నామినేషన్ దాఖలు చేశారు. ఈ సారి ఎన్నికల్లో విజయ్? రెండు చోట్ల పోటీ చేస్తున్నారు. మరొకటి తిరుచ్చి ఈస్ట్? నుంచి పోటీ చేస్తున్నారు. అయితే, నామినేషన్? అనంతరం విజయ్? రోడ్? షో నిర్వహించారు. ఏప్రిల్? 23న జరిగే ఎన్నికల్లో విజిల్? గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అదే సమయంలో డీఎంకే పాలనపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. డీఎంకే ఓ దుష్టశక్తి అని, వారి పాలనలో మహిళలకు భద్రతే లేదని ఆరోపించారు. డీఎంకే నుంచి తమిళనాడును కాపాడుకోవాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. అయితే, తాను ప్రజలకు సేవ చేయడానికే రాజకీయాల్లోకి వచ్చాయని విజయ్? చెప్పారు. తనని నమ్ముకున్న ప్రజలను ఎన్నటికీ మోసం చేయనని, అబద్ధం చెప్పనని విజయ్? అన్నారు. ప్రజా వ్యతిరేక ప్రభుత్వాన్ని నడిపే స్టాలిన్? సర్? కావాలా? లేక ప్రజలను ప్రేమించే విజయ్? కావాలా? మీరే తెల్చుకోవాలని విజయ్? పేర్కొన్నారు.ఇదిలా ఉండగా ఈ సారి తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకే మొత్తం 234 స్థానాల్లో 164 స్థానాలకు గానూ పోటీ చేయనుంది. మిగిలిన 70 స్థానాలను మిత్రపక్షాలకు కేటాయించింది. డీఎంకే కూటమిలో కాంగ్రెస్?కు 28 సీట్లు, కమ్యూనిటీ పార్టీ ఆఫ్? ఇండియాకు (సీపీఐ) 5, కమ్యూనిటీ పార్టీ ఆఫ్? ఇండియాకు 5 సీట్లు కేటాయించారు. అలాగే వీసీకేకు 8, ఎండీఎంకేకు 4 సీట్లు ఇచ్చారు. చిన్న పార్టీల్లో డీఎండీకేకు 10 సీట్లు, ఇండియన్? యూనియన్? ముస్లిం లీగ్?కు 2 సీట్లు కేటాయించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ఇక ప్రతిపక్ష పార్టీ "ూ×ూణవీఖ కూడా ఈ సారి ఎన్నికల బరిలో దూసుకెళ్తోంది. ఆ పార్టీ రెండో జాబితాలో 127 మంది అభ్యర్థులను ప్రకటించింది. దీంతో మొత్తం అభ్యర్థుల సంఖ్య 150కి చేరింది. పార్టీ అధినేత ఎడప్పాడి పళనిస్వామి నాయకత్వంలో మళ్లీ అధికారంలోకి రావాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇక, టీవీకే అధ్యక్షుడు విజయ్ కూడా తమ పార్టీ? అభ్యర్థుల జాబితాను ప్రకటించారు. తాను ప్రకటించిన 234 మంది అభ్యర్థుల జాబితాలో 23 మంది మహిళలకు చోటు కల్పించారు.